VISALAANDHRA VIJAYAWADA, PHONE : NO. 376

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. A-193

సంపుటి 9] విజయవాడ * 21 మే 1960 * శనివారం [సంచిక 53

అశోకా ఆమ్లా రత్నత్రయము
అశోకా ఆమ్లా హెయిర్ ఆయిల్, పొమేడ్, బ్రిలియంటైన్
నల్లని కురులకు, చల్లదనమునకు
సాటిలేనివి ప్రఖ్యాతిగాంచినవి
ASOKA AMLA Vegetable HAIR OIL
విజయ కెమికల్స్.....మద్రాసు-7.

ప్రభుత్వరంగంలో ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, మే 20

ప్రభుత్వ రంగంలో నెలకొల్పిన పరిశ్రమలలో 1959-60 వ సంవత్సరం లెక్కలనుబట్టి చూస్తే ఈ రంగంలో ఉత్పత్తి ఏటేటా పెరుగుతున్నదని తేలింది. ఉదాహరణకు పింగళూరు హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీలో ఉత్పత్తి 80 శాతం పెరిగింది. ద్వితీయ ప్రణాళికాంతానికి నిర్దేశించిన లక్ష్యాలు 3 సంవత్సరాలు ముందుగానే ఈ పరిశ్రమలో నెరవేరాయి.

నిరాయుధీకరణకై ఐరాస ముందు అమెరికన్ల ప్రదర్శన

న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్‌లో వేలాది ప్రజలతో బ్రహ్మాండమైన బహిరంగసభ

ఇవి అత్యంత ప్రమాద భరితమైన రోజులని రూజ్‌వెల్ట్ సతీమణి హెచ్చరిక

న్యూయార్క్, మే 20

నిరాయుధీకరణను బలపరుస్తూ, అణ్వస్త్ర పరీక్షలకు పూర్తిగా స్వస్తి చెప్పాలని కోరుతూ 3 వేల పైచిలుకు ప్రజలు గతరాత్రి ప్రొద్దుపోయిన తరువాత యిక్కడ ఐక్య రాజ్యసమితి కేంద్ర కార్యాలయానికి ఊరేగింపుగా వచ్చారు.

ఈ ప్రదర్శన అణ్వస్త్ర వ్యతిరేక విధాన జాతీయ కమిటీ ఆధ్వర్యాన జరిగింది. అంతకుముందు ఈ కమిటీ నాయకత్వాన న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్ క్రీడాస్థలంలో ఒక బహిరంగసభ జరిగింది.

నాయకుల ఉపన్యాసాలు వినడానికి క్రీడాస్థలంలోకి 17 వేల 500 మంది ప్రజలు వచ్చారని, స్థలం చాలక యింకా వందలాదిమంది క్రీడాస్థలంలోనూ, శాలిబాటలమీద నిలబడి లౌడ్‌స్పీకర్లద్వారా ఉపన్యాసాలు విన్నారని క్రీడాస్థలాధికారులు తెలిపారు.

ఈ సభలో మాట్లాడిన ఉపన్యాసకులలో అమెరికా మాజీ అధ్యక్షులు రూజ్‌వెల్ట్ సతీమణి ఎలినార్ రూజ్‌వెల్టు వున్నారు.

"ఇవి చాల ప్రముఖమూ, ప్రమాదకరమూ అయిన రోజులు. ఇంతకు మునుపెన్నడూ లేనంతగా నేడు మన మీద ఎక్కువ బాధ్యత వుంది" అని ఆమె చెప్పారు

పెకింగ్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శనకు ఏర్పాట్లు

పెకింగ్, మే 19

నవవైనాలో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఇంతవరకు జరిగిన ప్రదర్శనలన్నింటికన్నా పెద్ద ప్రదర్శనం పెకింగ్‌లో రేపు జరుగబోతున్నదని, పెకింగ్ రేడియో ప్రకటించింది.

శిఖరాగ్ర సమావేశం విషయంలో అమెరికా ఒడికట్టిన విచ్ఛిన్నకర పాత్రను ఖండించడానికే బ్రహ్మాండమైన ఈ ప్రదర్శనం జరగబోతున్నది

ఇటీవల అమెరికా - జపాన్ సైనిక సహకార సంధిపట్ల నిరసన తెలిపేందుకు పెకింగ్‌లో గొప్ప ప్రదర్శనం జరిగింది. అందులో పదిలక్షలకు పైగా ప్రజలు పాల్గొన్నారు ఇంతకన్నా ప్రదర్శనం కూడా రేపు జరగబోయే ప్రదర్శనం ముందు లెక్కలోకి రాకుండా పోతుందని పెకింగ్ రేడియో తెలిపింది. ఎక్కడికక్కడ ఈ ప్రదర్శనాన్ని వర్ణించడానికీ, ప్రసారం చేయడానికీ వైర్లెస్, టెలివిజన్ ఏర్పాట్లు అప్పుడే జరిగాయని పెకింగ్ రేడియో తెలిపింది.

దుగ్గిరాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌చే ధనాపహరణ

తెనాలి, మే 19

తెనాలి తాలూకా దుగ్గిరాల రెవిన్యూ ఇన్‌స్పెక్టరు వి. గోవిందరాజులు దాదాపు 80 వేల రూపాయల ప్రభుత్వ ధనాన్ని అపహరించి ప్రస్తుతం పరారీలో వున్నట్లు తెలుస్తోంది. ఈయన ప్రభుత్వానికి రావలసిన పన్నులు, అస్సలు తాలూకు డబ్బును రైతులనుండి, గ్రామాధికారులనుండి స్వయంగా వసూలు చేసినట్లున్నూ, దీనిని తెనాలి తహసీల్దారుగారు ఈనెల 6, 8 తేదీలలో దుగ్గిరాల, తుమ్మపూడి, పెదపాలెం గ్రామాలలో నమోదుచేసి విచారించినట్లున్నూ తెలుస్తోంది ఇంతవరకు బైటపడిన మొత్తాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

కొలకలూరు రు 5600, పేరుపూడి 5000, మోరంపూడి, 457, పెదపాలెం 2900, తుమ్మపూడి 1200, దుగ్గిరాల 315, ఈపూరు 600, పెదకొండూరు 1000. ఇది కాక ఇంకా మరికొన్ని మొత్తాలున్నాయని చెబుతున్నారు (వి. వి.)

కరీంనగరంలో సోషలిస్టులపై లాఠీఛార్జి

హైద్రాబాద్, మే 19

ఇక్కడికి 120 మైళ్ళ దూరంలో వున్న కరీంనగర్‌లో ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ జె గౌతమరావు మరొక 79 మంది అరెస్టు చేయబడ్డారని ఇక్కడ సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయంవారు తెలియజేస్తున్నారు.

సోషలిస్టుపార్టీ ఆ దేశాను సారం జిల్లా మేజస్ట్రేట్ కార్యాలయంలో పికెటింగ్ చేసేందుకు వారు వెళ్ళగా అరెస్టు చేయబడ్డారని తెలుస్తోంది.

ఊరేగింపుపై పోలీసులు నిన్న లాఠీఛార్జి జరిపారని, ఫలితంగా అయిదురికి గాయాలు తగిలాయనీ సోషలిస్టుపార్టీ కార్యాలయం నేడు ప్రకటించింది.

పోలీసుల అత్యాచారాలను తెలియజేయడానికై సోషలిస్టులు మేజస్ట్రేటు వద్దకు ఊరేగింపుగా వెళ్ళుతుండగా తోవలో పోలీసులు లాఠీఛార్జీ చేసినట్లు సత్యాగ్రహపోరాట కమిటి సభ్యుడు శ్రీ భద్రవిశాల్ పట్టి నేడొక ప్రకటనలో తెలియజేశారు.

ఇలాంటి పైఖరి శేషంలో దౌర్జన్యాలు చెచ్చరిల్లడానికి తోడ్పడుతాయని, ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలు కాపాడడానికి కృషి చేయాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కోయంబత్తూరు జిల్లాలోని మెదుక్కురుచి బ్లాక్ డెవలెప్‌మెంటు కార్యాలయంలోవున్న ఇంగ్లీషు బోర్డులను చెరిపినందుకు పదకొండుమంది సోషలిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

మహారాష్ట్ర శాసనసభ

జూలై 6 న మొట్టమొదటి సమావేశం

బొంబాయి, మే 19

మహారాష్ట్ర శాసనసభ మొట్టమొదటి సమావేశం జూలై ఆరవతేదీన ప్రారంభమవుతుంది. ఆరోజు జరిగే శాసనసభ ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నరు శ్రీ ప్రకాశ్ ప్రసంగిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిబంధనల ననుసరించి గవర్నరు ప్రారంభోత్సవం చేయవలసిన అవసరం లేదన్నారు. కాని నూతన రాష్ట్ర శాసనసభ మొదటి సమావేశం కాబట్టి గవర్నరు ప్రారంభోత్సవం చేయడం బాగుంటుందని భావించబడిందన్నారు.

కనిష్కునినాటి నాణ్యాలు హైద్రాబాదువద్ద బహిర్గతం

హైద్రాబాదు, మే 20

శ్రీరామచంద్ర గౌతమబుద్ధుల ఆకారాలు చెక్కిన బంగారు నాణెములు, హైద్రాబాదు నగరానికి అయిదు మైళ్ళ దూరంలోవున్న కర్మన్ ఘాట్‌వద్ద దొరికాయని ఇక్కడికి వార్త అందింది. వీటిలో కొన్ని కనిష్కుని కాలంనాటివని తెలుస్తున్నది.

ఒక రైతు తన పొలం దున్నుకొంటుండగా, భూమిలో పాతివుంచిన ఒక పాత్ర నాగలికి అడ్డువచ్చింది. అది తీసి చూడగా అందులో బంగారు నాణెములున్నాయి. ఈపొలం చాలా పురాతనమని భావించబడే ఒక ఆంజనేయాలయం ప్రక్కన ఉన్నదట.

పంచనామా జరిపి ఈ నాణెములను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

"ఐసెన్‌హోవర్ స్థానంలో ఉంటే క్షమాపణ కోరేవాణ్ణి"

అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేయనున్న డెమోక్రటిక్ అభ్యర్థి జాన్ కెన్నడీ ప్రకటన

ఫోర్ట్‌లెండ్, మే 18

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ స్థానంలో తానే ఉంటే, గూఢచారి విమాన సంఘటనపై కృశ్చేవ్‌కు క్షమాపణ చెప్పుకొని ఉండేవాడినని డెమోక్రటిక్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష స్థానానికి పోటీచేయదలచిన సెనేటర్ జాన్ కెన్నడీ నేడు ప్రకటించారు.

ఐసెన్‌హోవరును అడిగినట్లు కృశ్చేవ్ గనుక నన్ను క్షమాపణ చెప్పుకోమని అడిగిఉంటే నేను ఆ విధంగా తప్పక చెప్పి ఉండేవాణ్ణి. అని జాన్ కెన్నడీ అన్నారు. (ఈవార్త కుప్పుతూంగా నిన్ననే ఇచ్చాం. గూఢచారివిమానోదంతం మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని తాను భావించడంలేదన్నారు. కాని ఈ గూఢచారి విమానాన్ని పంపడం వలన చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందనీ, ఇది చాలా శోచనీయమనీ అన్నారు. శిఖరాగ్ర సమావేశానికి ఒక వారంలో ముందుగా ఇటువంటి పని జరగడం చాలా విచారకరమని అన్నారు.

న్యూఢిల్లీవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, మే 19

శిఖరాగ్ర సమావేశం విఫలమైనందుకు ఒక ప్రక్కన విచారం వెలిబుచ్చుతున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులలో కమ్ముకున్న కారు మేఘాలలో ఆశారేఖలు లేకపోలేదనీ భారత రాజధానిలోని అభిజ్ఞవర్గాలవారు భావించుతున్నారు.

ఈ సమావేశం విఫలమైనప్పటికీ, శాంతియుత సంభాషణలకు ఇక ఎట్టి అవకాశంలేదని వీరు భావించడంలేదు. "మరో శుభ సమయానికి శిఖరాగ్ర సమావేశం వాయిదాపడింది" అని వీరు అంటున్నారు.

కృష్ణమీనన్ అభిప్రాయం

భారత రక్షణశాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఏకారణాల వలన అయినప్పటికీ శిఖరాగ్ర సమావేశం విఫలం గావడం మన ప్రపంచమంతికీ విచారంగా ఉందన్నారు. ఇంకా ఇలా అన్నారు: "అగ్రనాయకులపై ప్రపంచ ప్రజలు పెద్ద ఆశలుపెట్టుకొని చూచున్నారు. అవన్నీ భగ్నమయ్యాయి. అయితే ఇందులో కొన్ని ఆశారేఖలు లేకపోలేదు.

"ఎప్పుడు అవసరమైతే అప్పుడు తిరిగి వస్తామని పశ్చిమదేశాధిపతులు చెప్పి వెళ్ళారు. అదే విధంగా రమ్యస్థలి తాము ఆరు ఏడు నెలల అనంతరం సంభాషణలకు సంసిద్ధంగా ఉంటామని ప్రకటించారు. అందువేత శిఖరాగ్ర సమావేశం అనే భావం పూర్తిగా పోలేదు. ప్రస్తుతానికి తారు మారు అయింది. అదే విచారించదగ్గ విషయం.

"ప్రపంచానికి అత్యవసరంగా పరిష్కారం కావలసిన అణుప్రయోగాల నిషేధం మున్నగు సమస్యలను పరిష్కరించాలి. ఈ సమావేశం, లేదా ఇటువంటి రెండు మూడు సమావేశాలు విఫలంగావచ్చు. ఏమైనప్పటికీ ఈ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి తప్పితే యుద్ధం ద్వారా కాదు. ఇందుకు ఎంతో ఓరిమి కావాలి. ఉద్రిక్తత, వైరుధ్యం పెచ్చుపెరుగుతూంటే ప్రపంచం చూస్తూఊరుకోదు"

లండన్‌కి మాక్ తిరిగిరాక

లండన్, మే 19

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ పారిస్‌నుండి విమానంలో లండన్ తిరిగి వచ్చారు:

ఎంతో ఆశపెట్టుకొన్న శిఖరాగ్ర సమావేశం ఇలా కావడం దిగ్భ్రాంతి కలిగించిందని మాక్మిలన్ పారిస్‌నుండి బయలుదేరేముందు అన్నారు

పశ్చిమదేశాలకూ, సోవియట్‌కూ మధ్య ఈ శిఖరాగ్ర సమావేశం తరువాత మునుపటికన్నా మంచి సంబంధాలేర్పడగలవని ప్రపంచమంతటా ప్రజలు ఆశించారు. ఇటీవలి పరిణామాలు, ఆయా దేశాల నాయకులు ఒకరినొకరు వ్యక్తిగతంగా కలుసుకోవడము-ఇవన్నీ ఈ ఆశను పెంచాయని మాక్మిలన్ అన్నారు.

ఇప్పుడు జరిగింది ఒక తాత్కాలిక సంఘటనగానే ఉండగలదని ఆశిస్తున్నామన్నారు. అయినప్పటికీ, మిత్రదేశాలతో కలిసి ఎటువంటి కొత్త పరిస్థితినయినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

రష్యా ఫిర్యాదు పరిశీలనకు భద్రతాసమితి సమావేశం

సోమవారం జరుగుతుందని అధికార ప్రకటన

ఐరాస కార్యాలయం, మే 19

అమెరికా గూఢచారి విమానం గురించి సోవియట్ చేసిన ఫిర్యాదును పరిశీలించేందుకు ఐరాస భద్రతాసమితి సోమవారం భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12-30 గంటలకు సమావేశ మవుతుందని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

అమెరికా వైమానిక గూఢచారి చర్యలు శాంతికి భంగకరంగా ఉన్నవని సోవియట్ ప్రభుత్వం తన ఫిర్యాదులో పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే.

ఈ ఫిర్యాదును వివరించే మెమొరాండం ప్రతులను ఐరాసలోని సోవియట్ ప్రతినిధివర్గంవారు భద్రతాసమితి ప్రతినిధులందరికీ పంచిపెట్టారు. అమెరికా విమానాలు ఇతర దేశాల సరిహద్దులను ఇకమీదట అతిక్రమించకుండా ఐరాస తగిన చర్యలు తీసుకోవాలని ఈ మెమొరాండంలో కోరారు.

అందులో ఇంకా యిలా ఉంది:

"అంతర్జాతీయ వ్యవహారాల్లో కవ్వింపు ధోరణులను ఐరాస అరికట్టించకపోతే, అది తన విధ్యుక్త ధర్మ నిర్వహణలో విఫలమవుతుంది.

"ప్రస్తుత సంఘటన విషయంలో ఐరాస తగినచర్య తీసుకొనకపోతే ఈ సంస్థ ప్రతిష్ఠ పెద్ద దెబ్బ తినడమే కాకుండా, అంతర్జాతీయ సహకారాన్ని భగ్నంచేసి, ప్రపంచశాంతికి ప్రమాదాలను తెచ్చిపెట్టే చర్యలను ప్రోత్సహించినట్లే కాగలదు"

అమెరికా, తన ఆత్మరక్షణకోసం అటూ పూర్తిగా నిరాధారమయిన వాదనలను కల్పించి వాటి సాకులో, ప్రపంచమంతటా, అన్ని దేశాల భద్రతకూ భంగం కలిగిస్తూంది. తక్కిన దేశాలూ, ఐరాస సంస్థా ఈ పరిస్థితిని సహించరాదు

శాంతికి ప్రమాదకరమయిన ఈ అమెరికా చర్యలను నిర్ణయాత్మకంగా ఖండించి, ఇతరదేశాల ఆకాశ సరిహద్దులను అతిక్రమించడం మానుకోవలసిందిగా అమెరికాను శాసించడం ఐరాస విధ్యుక్త ధర్మమని సోవియట్ భావిస్తూంది.

ఈ మెమొరాండం సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో సంతకంతో వెలువడింది

భద్రతాసంఘం చర్చలకు గ్రోమికో

సోవియట్ ఫిర్యాదుపై భద్రతాసంఘంలో వాదించడానికి గ్రోమికోయే స్వయంగా వస్తున్నారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ స్వయంగా నాయకత్వం వహిస్తారని తెలుస్తోంది.

అమెరికా ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి హెర్టర్ కాకుండా, ఐరాసలోని అమెరికా శాశ్వత ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్ నాయకత్వం వహిస్తారని భోగట్టా

సమావేశం తుపానులాగా ఉండగలదని ఊహ

సోవియట్ ఫిర్యాదుపై జరుగబోయే భద్రతాసమితి సమావేశం ఐరాస చరిత్రలోకెల్లా మహాతుఫానులాంటి సమావేశాల్లో ఒకటి కాగలదని అందరూ అనుకుంటున్నారు

సోవియట్ ఫిర్యాదుకు పోలిగా అమెరికా తన స్వేచ్ఛా విమానయాన పథాన్ని ప్రతిపాదిస్తే సరిపోదని మొదట అనుకున్నారు కాని దానిని ఇప్పుడు లేకుండా లేదనే సమాధానికి వాయిదా వేస్తుందని తెలుస్తూంది.

ఈ చర్చలలో అమెరికా ప్రచ్ఛన్న యుద్ధధోరణిలో కాకుండా, నిర్మాణాత్మక దృష్టితో పాల్గొంటూందని తెలుస్తూంది.

సైనిక విషయాల్లో సత్రకు ప్రభర్తవ నిబంధనావళి నొకదానినికూడా సోవియట్ ప్రతిపాదించగలదనీ, ఇది ప్రమాదవశాన యుద్ధం ప్రాప్తించకుండా నివారించగలదనీ, తూర్పు యూరప్ దేశాల ప్రతినిధులవలన తెలుస్తున్నదని రాయిటర్ వార్త. పశ్చిమ సంపూర్ణ నిరాయుధీకరణ జరిగినప్పుడే స్వేచ్ఛా విమానయానం సాధ్యం కాగలదనిరుమేనియా ప్రతినిధి బ్రూకన్ అన్నారు.

టర్కీలో తిరిగి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనాలు

అంకారా, మే 19

టర్కీ రాజధాని అంకారాలో నేడు వేయిమంది యువకులు మరొకసారి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనం చేశారు. ప్రతిపక్షమైన రిపబ్లికన్ పార్టీ నాయకుడు యిస్మట్ ఇనోమాని, ప్రభుత్వాన్ని విచక్షించి నందుకు పార్లమెంటులోనుండి తొలగించడంతో ప్రారంభమయిన ఈ విద్యార్థి, యువజన ప్రదర్శనాలు కొనసాగుతూనే ఉన్నాయి.

నేడు ప్రదర్శన చేసిన వేయిమంది యువజనుల్లో విద్యార్థులే కాకుండా, విద్యార్థినులు కూడా ఉన్నారు. "స్వాతంత్ర్యం -స్వాతంత్ర్యం" అని నినాదాలిస్తూ వీరి ప్రదర్శనం చేశారు కేమాల్ ఆటాటర్కీ సమాధివద్ద ఒక యువతి దేశభక్తి గీతాన్ని పాడింది.

పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి ప్రదర్శకులను చెదరగొట్టారు. ముగ్గురు యువతులతో సహా 17 మందిని అరెస్టు చేశారు.

ఇది జరిగిన తరువాత మరికొంత సేపటికి మరొక రెండువేలమంది అంకారా నగరం మధ్యభాగంలో మరొక గొప్ప ప్రదర్శనం చేశారు.

ఈ ప్రదర్శనంలో యువకులు "సైన్యం వచ్చిల్లాలి- పోలీసులు శాశవం కావాలి" నినాదాలిచ్చారు పోలీసులు వీరినికూడా చెదరగొట్టారు.

టర్కీలోని రెండవ ముఖ్యపట్టణమయిన ఇస్తాంబుల్‌లో ఈవేళే ఇటువంటి ప్రదర్శనం మరొకటి జరిగింది.

ఈ ప్రదర్శనాలను చూస్తూన్నవారు, దక్షిణ కొరియాలో నియంత సింగ్మన్‌రీని ఇటీవల కూలదోసిన విద్యార్థి ప్రదర్శనాల పోలికలు చాలా కనబడుతున్నాయని అంటున్నారు.

కేమల్ సేవింగ్స్ ఉద్యమానికి మైసూరు జిల్లాను "ఆదర్శజిల్లాగా" ఎన్నుకున్నట్లు వార్త.

ప్రథమ శ్రేణిలో యమ్. ఎ. ప్యాసైన అంధ విద్యార్థి

ఆగ్రా, మే 19

ఆగ్రా కాలేజీకి చెందిన వేద ప్రకాశ్ అనే గ్రుడ్డి విద్యార్థి ఈ ఏడాది యమ్. ఎ. (తత్వశాస్త్రం) పరీక్షలో ప్రథమ శ్రేణిలో ప్యాసైనట్లు నిన్న ఆగ్రాయూనివర్శిటీవారు ప్రకటించారు.

పదిసెలల బిడ్డగా వున్నప్పుడు వేద ప్రకాశ్‌కు ఆటలమ్మవలన కండ్లు పోయడం మూలంగా గ్రుడ్డివాడయ్యాడు. అతడు తన 28 వ యేట యమ్. ఎ. ప్యాసయ్యాడు.

1954 లో ప్రయివేటుగా పరీక్షకు కూర్చొని అతడు మెట్రిక్యులేషన్ ప్యాసయ్యాడు. ఆ తరువాత అతడు ఆగ్రా కాలేజీలో చేరి బి. ఏ. రెండో డివిజన్‌లో ప్యాసయ్యాడు.

కాలేజీలో అతను వ్యాసరచనలు పోటీల్లోనూ, వాగ్వివాద పోటీల్లోనూ పాల్గొనేవాడు తన కాలేజీ తరఫున అంతరాష్ట్రీయ పోటీల్లోకూడా పాల్గొన్నాడు. ఈ సందర్భంలోనే అతడు సుమారు 30 మొదటి బహుమతులను పొందాడు.

హామర్‌షెల్డ్ హెచ్చరిక

ఐరాస నిర్ణయాత్మక పాత్ర ఇనుమడించాలని విజ్ఞప్తి

ఐరాస కార్యాలయం, మే 19

ప్రమాదకరమైన యుద్ధం విరుచుకుపడే అవకాశాలను గురించి ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ నేడొక పత్రికాగోష్ఠిలో హెచ్చరించారు ఇప్పుడేర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోడానికి ఐరాస సర్వశక్తులనూ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హామర్‌షెల్డ్ ఈ దిగువ విషయాలు తెలిపారు:

ప్రమాదకరమైన యుద్ధం విరుచుకుపడే అవకాశంవుంది. తెలిసీ, తెలిసీ, ఎక్కడా నేటి ప్రపంచంలో, యుద్ధానికి పోకు.

వాతావరణం బాగా వేడెక్కిపోయి ఉన్న పరిస్థితిలో ఒక ప్రమాదమో, లేక ఒక సంఘటనో ఎంతైనా హానిని లేగించగలదు. ఆ కారణంచేత ఇప్పుడు వాతావరణాన్ని చల్లబరచడమే మన కర్తవ్యంగా ఉండాలి. ప్రమాదాలూ, సంఘటనలూ తప్పనిసరి కావచ్చు అయినప్పటికీ, వాటి ప్రభావాన్ని పరిమితం చేయడానికి యత్నించాలి.

ప్రస్తుతం తీవ్రపరిస్థితే ఏర్పడింది అయితే, యాదృచ్ఛికయుద్ధం విషయంలో ఇప్పుడు తీసుకున్న జాగ్రత్తకన్నా ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వచ్చిందనుకోను.

శిఖరాగ్ర స్థాయిలో కొన్ని అంతర్జాతీయ సమస్యల పరిశీలనకు జరిగిన ప్రయత్నం విఫలంకావడం విచారకరం అనుసమస్యలు మనముందు అలాగే వుండిపోయాయి. ఐరాస ప్రత్యేక భాధ్యత వహించిన నిరాయుధీకరణ సమస్య వీటిలో ఒకటి. ఈ సమస్యపై జెనీవాలో తూర్పు పశ్చిమ రాజ్యాల చర్చలు కొనసాగుతాయనే ఆశిస్తాను.

పెద్దవీ, చిన్నవీ అనే భేదంలేకుండా అన్ని దేశాలూ కలిసి ప్రస్తుత పరిస్థితిని అధిగమించడానికీ, ఐరాస యొక్క దాని శాఖలయొక్క సర్వశక్తులనూ పూర్తిగా వినియోగించగలవనే ఆశిస్తున్నాను లేకపోతే ఈ ప్రస్తుత పరిస్థితి చాలకాలం వరకు మనల్ని కట్టిపడేస్తుంది

ప్రస్తుత సంక్షోభాన్ని తొలగించడానికి స్వయంగా ఏదయినా చొరవ తీసుకుంటారా అని విలేకరులు అడిగారు. ఇక ముందుకూడా పరిస్థితినుండి బయట పడేలా చేయడానికి ఐరాస ప్రధాన కార్యదర్శి

(మిగతా 2 వ పేజీలో)

బెర్లిన్‌లో ప్రధాని క్రుశ్చేవ్‌కు స్వాగతం

తూర్పు బెర్లిన్, మే 19

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ పారిస్ నుండి నేడిక్కడకు వచ్చారు జెట్ విమానం నుండి క్రుశ్చేవ్ దిగగానే తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ హెర్‌వాల్టర్ ఆల్‌బ్రిట్, ప్రధాని ఓట్టో గ్రోట్‌వాల్, ఇతర ఉద్యోగులు సాదరం యిచ్చిన తరువాత క్రుశ్చేవ్ పైనికాభిరందనం స్వీకరించారు. బాలికలు ఆయనకు పుష్పగుచ్ఛాలను అందించారు. జర్మన్ ప్రభుత్వోద్యోగులతో కరచాలనం చేసుకుంటూ ముందుకు నడిచారు.

ఆ తరువాత ప్రధాని క్రుశ్చేవ్ కారు వద్దకు వెళ్ళడానికి బదులు కుడివైపు తిరిగి విమానాశ్రయానికి తిరుగుముఖమవుతున్నట్ల

కార్వరినామ సంవత్సర
వైశాఖ ఏకాదశి వ. 2-12
ఉత్తరాభాద్ర ఉ 9-59

విశాలాంధ్ర

శనివారం 21-5-1960

వంశధార ప్రాజెక్టు

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికంగానూ, వ్యవసాయకంగానూ వెనుకబడివున్న ప్రాంతాల్లో శ్రీకాకుళం జిల్లా ఒకటి.

ఇక్కడ వంశధార, నాగావళి, బాహుదా, స్వర్ణముఖి, మహేంద్రతనయ, వేగవతివంటి నదులు, ఉపనదులూ ప్రవహిస్తున్నా సాగునవసరమైన నీటిపారుదల సౌకర్యాలు బహు స్వల్పం. చెరువులు, బావులు, ఊటకాలవలు మున్నగు వాటికింద దాదాపు మూడున్నర లక్షల ఎకరాలు సాగవుతూంటే, ప్రభుత్వమేర్పరచిన మైనరు, మేజరు నీటి సరుపాయాల కింద లక్షా 66 వేల ఎకరాలు మాత్రమే సాగవుతున్నాయి.

ఇట్టి పరిస్థితుల్లో ఈ జిల్లాకు సంబంధించిన మేజర్ ప్రాజెక్టు నిర్మాణం ఎంత ప్రధాన కర్తవ్యమో వేరే చెప్పనక్కరలేదు.

వంశధార ప్రాజెక్టుకోసం ప్రజలు ఆందోళన ప్రారంభించిగానీ, దాన్ని కట్టబోతున్నట్టు ఆంధ్రప్రభుత్వం కబుర్లు మొదలుపెట్టిగానీ కొన్నేళ్లు కావస్తున్నది. ఎస్టిమేట్లు, పథకాలూ తయారవుతూనే వున్నాయి. డబ్బు కేటాయింపులు, శంకుస్థాపనలూ జరుగుతూనే వున్నాయి. కాని ప్రాజెక్టు ఎక్కడకట్టాలో అసలు స్థలమే ఇంతవరకు నిర్ధారణ కాలేదు. ఒకరు గొట్టాపద్ద కట్టాలంటే, మరొకరు సింగిడివద్ద అంటారు. అదీ ఇదీ కాదు గుడారివద్ద అయితే బాగుంటుందంటారు ఇంకొకరు.

మనం ఏ నదిమీద ఎక్కడ ప్రాజెక్టు కట్టకుండా వున్నా ఇతర రాష్ట్రాలనుంచి ఏదో ఒకటేదో తప్పటంలేదు. తుంగభద్రకు మైసూరు ప్రభుత్వమూ, పోచంపాడుకు బొంబాయి ప్రభుత్వమూ, తోరణియూరుకు మద్రాసు ప్రభుత్వమూ పేచీ పెడుతున్నట్టుగా, వంశధారకు కూడా ఒరిస్సా ప్రభుత్వం అడ్డుపడుతోంది.

దీనికితోడు స్థానిక కాంగ్రెసు నాయకుల్లో కూడా స్థల నిర్ణయంపై ఒకరికొకరు రాజకీయాలు పన్నుకొచ్చి, ఆంధ్రప్రభుత్వం ఇదమిత్థంగా ఏమీ తేల్చలేక పోతోంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు 12 కోట్ల 56 లక్షలు ఖర్చవుతుందని అంచనా. అందుకుగాను కేంద్రప్రణాళికలో రు 85 లక్షలు కేటాయించారు. 1917 కోట్ల 30 లక్షల ఘనపుటడుగులనీరు నిల్వచేసే రిజర్వాయరుతో గొట్టవద్ద డాం కట్టితే, 33 మైళ్ళ పొడవుండే కుడికాలవకింద 73,750 ఎకరాలూ, 60 మైళ్ళపొడవుండే ఎడమకాలవకింద లక్షా 34 వేల ఎకరాలూ, గొట్టకు 26 మైళ్లు ఎగువగా సింగిడివద్ద ఒరిస్సా ప్రభుత్వం అనుమతితో బ్యారేజీ కట్టి 27 మైళ్ల పొడవున హైలెవెల్ కెనాల్ ఏర్పరిస్తే 18 వేల ఎకరాలూ ముందటివంట సాగవుతుందని ప్రభుత్వవర్గం. ఇదికాక 50 వేల ఎకరాల్లో కెండో వంటా, 36 వేల ఎకరాల్లో రోగు, జనము నవ్వారాలూ పండించుకోవచ్చని అంచనా. అంటే శ్రీకాకుళం జిల్లాలోని నాలుగు తాలూకాల్లో మొత్తం మూడులక్షల పన్నెండు వేల ఎకరాలు సాగవుతాయన్నమాట.

వంశధార కింద ఉన్న భూములు చాలా సారవంతమైనవనీ, ఆ ఒండు తగిలినచోట కొన్నేళ్ళపాటు ఎరువులు వేయకుండానే రాజనాలు పండే బంగరుగడ్డ ఉన్నదనీ ప్రతీతి.

అటువంటిచోట ప్రాజెక్టు నిర్మాణానికి ఇంత కాలయాపన జరగటంగానీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలమధ్యనో, కాంగ్రెసు పార్టీలోని రెండు ముఠాల మధ్యనో ఇది పాచిక కావటంగానీ, ఇంతవరకు స్థలమే నిర్ణయం కాకపోవటంగానీ క్షమించరానిది.

ఏసాంకేతిక నిపుణులతోనో ఒక సంఘం నియమించి, వారు నిర్ధరించిన స్థలంలో ప్రాజెక్టు నిర్మించేదానికి అందరూ ఎందుకనో కలసిరాకపోవడం బోధపడకుండా ఉంది.

ఇటీవల పెక్కులి తాలూకా నందిగాంలో వంశధార ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన అఖిలపక్ష సమావేశం కూడా ఇట్టి తీర్మానమే చేసినట్టువింటున్నాం.

ఆంధ్రప్రభుత్వం ఇకనైనా జాగుజరపక సాంకేతిక నిపుణుల సహాయంతో స్థలం నిర్ధారణ చేయించి వెంటనే పని ప్రారంభించాలనీ, కనీసం మూడో ప్రణాళిక ముగిసేలోగానైనా వంశధార ప్రాజెక్టుకు ముక్తికలిగేటట్లు చూడాలనీ హెచ్చరిస్తున్నాం.

అ. భా. కిసాన్ సభ నిర్మాణ సమస్యలు

మహాసభలో ప్రధాన కార్యదర్శి శ్రీ భవానీసేన్ నివేదిక

ఘాజీపూర్, మే 19

"ఒకవైపు రాష్ట్రాలలో రైతు ఉద్యమం విస్తృతమవుతుండగా మరొకవైపు అఖిలభారత కిసాన్‌సభ సభ్యత్వం ఏడాదికేడాదికి పడిపోతున్నది. దీనికి కారణాలేమో పరిశీలించి, సంఘ నిర్మాణం పటిష్టం చేయవలసిన అవసరముంది" అని అఖిలభారత కిసాన్‌సభ 17 వ వార్షిక మహాసభకు కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ భవానీసేన్ సమర్పించిన నివేదికలో హెచ్చరిక చేశారు.

కార్యదర్శి నివేదికలో ఈ విషయమై క్రింది వివరాలున్నాయి.

"1955 తరువాత కిసాన్ సభ సభ్యత్వం క్రమంగా తగ్గుముఖం పట్టింది. 1955 లో సభ్యత్వం ఉచ్ఛస్థాయి నందుకొన్నది. అప్పటి సభ్యత్వం 10, 86, 909 ఆ తరువాత సంవత్సరం సభ్యత్వం 7, 36, 575 కి పడిపోయింది. 57 లో ఇది 6,09 301 కి తగ్గింది. అఖిలభారత కిసాన్‌సభ 15వ వార్షిక మహాసభ 1957 లో జరిగింది. 1958 లో మహాసభ జరగలేదు. 1959 లో 16 వ మహాసభ జరుపుకొన్నాం. ఆ సంవత్సరం సభ్యత్వం సుమారు 8 లక్షలు. ఈ సంవత్సరం (1960) మాకందిన సభ్యత్వ రుసుము బట్టి మొత్తం సభ్యత్వం మూడులక్షలకు మించదు. మన సంఘ నిర్మాణపరిస్థితి ఎంత తీవ్రంగావుందో ఇది తెలియజేస్తున్నది.

"కిసాన్‌సభ నిర్మాణ సమస్యలను గురించి మనం అన్ని స్థాయిలలో ఆమూలాగ్రంగా చర్చించడం అత్యవసరం. పక్షపాతులను ఇలాగే కొనసాగనిస్తే యీ ప్రజాసంఘం రూపనాశక్రియలు లేకుండా పొయ్యే ప్రమాదముంది.

విచిత్రమేమంటే, రైతుల పాక్షిక కోర్కెలపై, వివిధ రాష్ట్రాలలో రైతు ఉద్యమం పెంపొందుతున్న సమయంలోనే ఈ సభ్యత్వం యిలా తగ్గుముఖం పడుతున్నది" అన్నారు శ్రీ భవానీసేన్.

ఈ ఉద్యమాలకు ఉదాహరణగా, పంజాబులో అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు, మహారాష్ట్రంలో బంజరు భూములపై వ్యవసాయ కార్మికులు సాగించిన ఉద్యమం, ఆంధ్ర రైతు సంఘం ప్రభుత్వ బంజరును పంపిణీ సమస్యపై జరిపిన ఆందోళన, పశ్చిమ బంగాలలో ఆహారాందోళన, అదనపు భూముల పంపకానికై జరిపిన పోరాటాలు, అస్సాంలో చేదఖర్చుకు వ్యతిరేకంగానూ, బంజర్ల పంపకం కోసమూ జరిగిన ఆందోళన వీటిని ప్రధానంగా శ్రీ భవానీసేన్ పేర్కొన్నారు "ఇందువల్ల కిసాన్‌సభ నిర్మాణ బలహీనతకు కారణాలు పరిస్థితులు మాత్రం కాదనేది రుజువవుతున్నదని" శ్రీ సేన్ నిర్ధారణ చేశారు.

కిసాన్‌సభలో ప్రముఖ పదవుల్లో వున్నవారుకూడా తమ పూర్తి కాలాన్ని కిసాన్‌సభ కార్యకలాపాలకు వినియోగించటానికి ఇష్టపడటం లేదనే విషయం కార్యదర్శి నివేదికలో వెల్లడయింది. అఖిలభారత కిసాన్ సభ రాజకీయంగా సంఘటితమైన రైతులను మాత్రమే అంటిపెట్టుకొని వుండే పరిస్థితిలో ఉన్నదని శ్రీ సేన్ అన్నారు.

"పెద్ద ఉద్యమాలు నడుపుతూన్న సందర్భంలో, ఈ అడ్డుగోడలను కొంతలా కొంత మనం పడగొట్ట గలిగినప్పటికీ, ఇది తాత్కాలికంగానే జరుగుతూ వచ్చింది. తత్కారణంగా, కిసాన్‌సభ రైతులందరికీ ప్రాతినిధ్యం వహించే సంస్థగా రైతుల హృదయపీఠంలో స్థానం సంపాదించలేదనేది వాస్తవం. ఈ పరిస్థితుల్లో భూసంస్కరణలపై జరుగుతున్న ఆందోళన రాష్ట్ర పరిషత్తులను దాటి వేళవ్యాప్త ఉద్యమంగా రూపొందుతున్నదికాబట్టి, ఇదికిసాన్‌సభ నిర్మాణ బలహీనతను తొలగించడానికి అవకాశమిస్తున్నది" అన్నారు శ్రీ సేన్.

ఆటో మొబైల్ వ్యాపారంలో పనివారు

ఉద్యోగ భద్రతపై ఆందోళన

హైద్రాబాద్, మే 20

ఆటోమొబైల్ వ్యాపారసంస్థలలోని పనివారికి ఉద్యోగభద్రత విషయమై హామీ ఇవ్వడానికి ప్రభుత్వం తగు శాసనం రూపొందించాలని హైద్రాబాదు ఆటోమొబైల్ ఉద్యోగుల సంఘం తీర్మానించింది.

ఈ సంఘ సర్వసభ్య సమావేశం సంఘాధ్యక్షులు ఈనెల 16 న శ్రీ భగవాన్‌దాస్ ధాకర్ ఇంట్లో జరిగింది. పూనాకు బదిలీ అయిన సంఘ కార్యదర్శి శ్రీ ఎ. వసంతగిరి స్థానానికి శ్రీయుం వి. పాల్‌ను ఎన్నుకున్నారు.

తరుచు సంవత్సరం, సంవత్సరం ఇంక్రిమెంట్లు మంజూరు చేసేలా సభ్యులు తమ తమ యజమానులను కోరాలని సమావేశం నిర్ణయించింది.

తరువాత శ్రీ వసంతగిరికి యూనియన్ తరఫున తేనీటివిందు చేశారు.

వత్తిత్వం నిరసించాలనే కోర్కె ఆ ప్రకటనలో విదితమైనదికూడా. అనుకోకాగ్రహుల శాంతి వాంఛనే తిరిగి ఆప్రకటనలో పేర్కొన్నారు. ఏది ఎలాజరిగినా ఇష్టపడు కాకపోతే తర్వాత ఆరునెలమీద మాసాల్లోనైనా పాశ్చాత్యులు గా హృదయపూర్వకంగా శాంతియుత పరిష్కారానికి అవకాశమిస్తారనే ఆశ మాస్కోకు వున్నట్లు ప్రకటన సూచిస్తోంది.

"ఈ లోగా పాశ్చాత్యరాజ్యాలవారు తమ బాధ్యతలను గురించి ఇంతకంటే ఎక్కువగా రాయ్యాలని చెబుతూ సంపాదిస్తారని ఆశలు అస్తున్నారు."

అంబాలా - సిమ్లా రోడ్డుపై వున్న కాందిశీకుల కాలనీలో జరిగిన ఒక కొట్లాటలో ఏడుగురికి గాయాలు తగిలాయని వార్త.

భవన నిర్మాణ కార్మికుల కనీసవేతనాల సమస్య

శ్రీ దేవరాజ్ ప్రకటన

హైద్రాబాద్, మే 18

భవన నిర్మాణ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాప్యంచేస్తున్నందుకు తాను నిరసన తెలియజేస్తూ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘ కార్యదర్శి శ్రీ దేవరాజ్ నేడొక ప్రకటన చేశారు.

"ఇందువల్ల ఈ కార్మికుల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యాపించింది. వైద్య కళాశాల, ఆంధ్రబ్యాంకు, స్టేట్ లైబ్రరీ (గ్రంథాలయం), ఉస్మానియా ఆసుపత్రి, పాలిటెక్నికల్ కళాశాల, మొదలుకు అనేక సంస్థల భవనాల నిర్మాణంలోనూ పాల్గొన్న వేలాది కార్మికులు ఈ సమస్యపై సమ్మె చేశారు. యూనియన్ ఎంతో వారికి నచ్చజెప్పిన తరువాతగాని వారు మళ్ళీ పనిలో చేరలేదు. కనీస వేతన సంఘంకూడ ఈ విషయమై తమ సిఫారసులను ప్రభుత్వానికి పంపించింది. కాబట్టి ప్రభుత్వం యిక ఏమాత్రమూ జాప్యం చేయకుండా వీరి కనీసవేతనం విషయమై తగునిర్ణయం వెంటనే ప్రకటించాలనికోరుతున్నాను"

రూపాదొంగలముఠా పూర్తిగా రూపుమాపు

తేజసింగ్, లుక్కాలు దొంగిపోవడంతో

కనరా, మే 18

ఆచార్య వినోబాభావేకు పదకొండు మంది ప్రముఖ దొంగలు లొంగిపోవడంతో రూపాదొంగల ముఠా పూర్తిగా రూపుమాసిపోయినట్లు ఎంచబడుతున్నది. ఇలా బిచ్చికంగా దొంగల ముఠాను రద్దు చేసుకోవడం మన దేశంలో యిదే మొదటిసారి.

అధికార వర్గాలు యిస్తున్న సమాచారాన్ని బట్టి రూపా బందిపోటు దొంగల ముఠా 22 సంవత్సరాలక్రిందట మాన్‌సింగ్ చేతిలోకెళ్లి బడింది. 17 సంవత్సరాలపాటు మాన్‌సింగ్ ఎన్నో బందిపోటు దొంగతనాలు, హత్యలు జరిపాడు. కడకు 1955 లో అతడు చంపివేయబడ్డాడు.

ఆ తరువాత ఈ ముఠాలో మాన్‌సింగ్‌కు తుడిభుజంగా పనిచేసిన రూపా నాయకుడయ్యాడు. టెలిస్కోపిక్ రైఫిల్‌ను ఉపయోగించడంలో రూపా మంచి నిపుణుడు. చివరికి క్రిందటి సంవత్సరంఅతడుకూడా పైశలీపోలీస్ దళంచే చంపివేయబడ్డాడు.

రూపాను చంపివేయడంతో అతని ముఠా మూడుగా చీలింది. నాయకత్వం విషయంలో భేదాలు ఏర్పడ్డాయి. మూడుముఠాలకు రామనాథ్, తేజ్ సింగ్, లుక్కాలు నాయకత్వాన వుండేవి. ఒక్కొక్కప్పుడు మూడు ముఠాలు కలిసి బందిపోటు దొంగతనాలు జరిపేవి.

ఈ సంవత్సరంలో రామనాథ్ అతని అనుచరులు చంపివేయబడ్డారు.

ఇంకా యిప్పుడు తేజసింగ్, లుక్కా వినోబాకు లొంగిపోవడంతో మొత్తం రూపా ముఠా రూపుమాసినట్లు ఎంచబడుతోంది.

ప్రీ ప్రొఫెషనల్ తరగతులు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మూడు దఫాలు మాత్రమే పరీక్షకు హాజరైనే అవకాశం

హైద్రాబాదు, మే 18

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారి ప్రీ-ప్రొఫెషనల్ తరగతులు చదివే విద్యార్థులు తాము ఆ తరగతుల్లో చేరిన తరువాత వెంటనే మూడు పరీక్షలలోపలనే ఉత్తీర్ణులు కావాలి. ఏ కారణంవల్లనైనా ఈ పరీక్షలకు కూర్చొనలేకపోయినా, లేక కూర్చొని ఉత్తీర్ణులు కాకపోయినా, అటువంటి విద్యార్థి ఆయా వృత్తివిద్యాకళాశాలల్లో ప్రవేశించేందుకు అర్హుల కోల్పోతాడు.

అయితే, ఈ మూడు పరీక్షలు అయిపోయిన తరువాత పరీక్షకు కూర్చొని ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు బి. యస్. సి. చదవడానికి దరఖాస్తు పెట్టుకోవచ్చు.

1957-58 విద్యా సంవత్సరంలో ప్రీ-ప్రొఫెషనల్ తరగతుల్లో ప్రవేశించినవారు, 58-59 విద్యా సంవత్సరంలో ప్రీ-ఇంజనీరింగు, ప్రీ-అగ్రికల్చర్, ప్రీ-మెడికల్, ప్రీ-వెటర్నరీ తరగతులకు ఎన్నికయిన విద్యార్థులు, 1960 సెప్టెంబరు పరీక్షల్లో నూ ఉత్తీర్ణులయితే, ఆయా వృత్తివిద్యాకళాశాలల్లో ప్రవేశించడానికి అర్హత పొందుతారు. 1959 - 60 తరువాత ప్రీ-ప్రొఫెషనల్ తరగతుల్లో చేరిన విద్యార్థులకుమాత్రం ఆ తరువాత మూడుదఫాలు మాత్రమే పరీక్షకు కూర్చొనే అవకాశంవుంటుంది (వి.వి.)

కేరళ భూసంస్కరణ బిల్లు

రాష్ట్ర మంత్రివర్గ చర్చలు

తిరువనంతపురం, మే 19

కేరళ మాజీ కమ్యూనిస్టు మంత్రివర్గం చేరూపొందించిబడి నెహరూ కాంగ్రెస్ ఆమోదముద్రకోసం వేచివున్న కేరళ భూసంస్కరణల బిల్లులో కల్పించాల్సిన అవసరమైన సవరణలనుగూర్చి రాష్ట్ర మంత్రివర్గం నేడు 10 గంటలపాటు చర్చలు జరిపిందని సాయంత్రం యిక్కడ తెలియవచ్చింది.

బిల్లులోని వివిధ క్లాజులపై మంత్రివర్గ అభిప్రాయాలు కేంద్రప్రభుత్వానికి కంటనే తెలియపర్చబడతాయని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

సవరణలనుగూర్చిన రాష్ట్రపతి సూచనలకు తుదిరూపం యిచ్చే ముందు బిల్లులోని కొన్ని విషయాలపై రాష్ట్ర మంత్రివర్గం కొన్ని అభిప్రాయాలను వ్యక్తపర్చింది.

కొన్ని విషయాలపై మంత్రివర్గం ఏకగ్రీవ నిర్ణయాలకు వచ్చినట్లు ఈ వర్గాలు తెలిపాయి.

హైద్రాబాద్ ఐక్య పౌర కమిటీ

కార్పొరేషన్ ఎన్నికల ప్రణాళికపై చర్చలు

హైద్రాబాద్, మే 21

హైద్రాబాద్ ఐక్య పౌర కమిటీ ఈ నెల 17 న అడ్వొకేట్ శ్రీ పి. శివశంకర్ అధ్యక్షతన సమావేశమై నగర కార్పొరేషన్ ఎన్నికల సందర్భంలో ప్రజలముందు కమిటీతరఫున వుంచబోవలసిన ఎన్నికల ప్రణాళికను గూర్చి చర్చించింది.

సమావేశంలో కొంతమంది ప్రతిపాదించిన సవరణలను దృష్టిలోవుంచుకొని ప్రణాళికను రూపొందించారు.

పౌర కమిటీకి శ్రీ మనోహర్ పాణ్డేను అధ్యక్షులుగానూ, శ్రీ ఎ ఆర్. దేవరాజ్‌ను కార్యదర్శిగానూ ఎన్నుకున్నారు.

ఐక్యపౌరకమిటీ తరఫున కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీచేయడానికై కొందరు సెట్టుకొన్న దరఖాస్తులను గురించి సమావేశంలో చర్చించారు. అభ్యర్థులుతమ జాబితాను ఈనెల 24 న జరిగే కమిటీ సమావేశంలో తయారు చేయడానికి నిర్ణయించారు.

సమావేశంలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ రాజబహద్దూర్ గౌడ్, కె. యల్. మహేంద్ర, శ్రీ పి. లక్ష్మీదాసు మొదలగువారు పాల్గొన్నారు.

'అమెరికా తన మిత్రులను ఇరకాటంలో పెట్టింది': అడిలై స్టీవెన్సన్ విమర్శ

చికాగో, మే 19

ఐసెన్‌హోవర్ ప్రభుత్వం శిఖరాగ్ర సమావేశం సందర్భంలో తన ప్రవర్తనద్వారా అమెరికా మిత్రదేశాలను ఇరకాటంలో పెట్టింది, ఆయా దేశాల్లోని అమెరికా వ్యతిరేక స్థావరాలకు ప్రమాదం తెచ్చిపెట్టింది సోవియట్‌తో ఘర్షణప్రదమయిన సంప్రతింపులను అసాధ్యం చేయడానికి ఒడిగట్టిందని, అమెరికా డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షపదవికి పోటీపడుతున్న అడిలై స్టీవెన్సన్ నేడిక్కడ ఒక ప్రసంగంలో అన్నారు. తన పార్టీకి నిధి సేకరణ సందర్భంలో జరిగిన ఒక విందులో ఆయన ఈ ప్రసంగం చేశారు.

అమెరికా గూఢచారి ఉదంతాన్నీ, శిఖరాగ్ర సమావేశంలో అమెరికా ప్రవర్తనమూ ఆయన సింహావలోకనం చేశారు. ఆయన ఇంకా ఈ దిగువ విషయాలు తెలిపారు:

తీవ్ర ప్రతిష్టంభన సమయంలో కూడా జాతీయ ఐకమత్యం పేరిట అంతా కప్పిపెట్టుటనే సమస్యే లేదు. ప్రభుత్వం చేసిన అవకతవకలనూ, పొరపాట్లనూ తూర్పారబట్టడం ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుత ప్రతిపక్ష విధ్యుక్త ధర్మం.

మన మనుగడకు సోవియటుతో సంప్రతింపులు చాల ప్రధానం. అటువంటి సంప్రతింపులు ఫలప్రదం కావడాన్ని, ఐసెన్‌హోవర్ మంత్రివర్గం, తాను అధికారంలో ఉన్నంతవరకూ, అసాధ్యం చేసివేయగలదని ఆయన అన్నారు.

శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నం చేసింది కృశ్చేవే అని అంటే, అమెరికా ప్రభుత్వం తన ప్రవర్తన ద్వారా అందుకాయనకు తోడ్పడిందని చెప్పకతప్పదు అని స్టీవెన్సన్ అన్నారు.

నల్లగొండ జిల్లాలో మళ్లీ పరీక్షలు

నల్లగొండ, మే 18

నల్లగొండ జిల్లాలో ఈ ఏడు పరీక్షల్లో తప్పిపోయిన విద్యార్థులకై మళ్లీ పరీక్షలు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వులిచ్చారు.

గ్రామీణ ప్రవేశపెట్టిన "క్లిష్ట పద్ధతి" పద్ధతి అటు విద్యార్థులకు, ఇటు కొంతమంది ఉపాధ్యాయులకుకూడా సరిగా అవగాహన కానందువల్ల యీసారి వివిధ తరగతులలో ముఖ్యంగా 8 వ తరగతిలో చాలామంది విద్యార్థులు పరీక్ష తప్పిపోయారు. అందువల్ల ఈనెల 25 వ తేదీ నల్లగొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రుల ప్రతినిధుల సమావేశమై ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తేవడానికై ఒక కమిటీని ఎన్నుకున్నారు. కమిటికి శ్రీయుతులు కె. వెంకటరామారావు, కె. రామకృష్ణారెడ్డి, కాశిం అలీ ఆలీఖ్, బి. సుధర్శనరావు సభ్యులు. వీరంతా మే 2 వ తేదీ విద్యాశాఖ డైరెక్టరును కలుసుకొని పరిస్థితులనుగూర్చి వివరించి మళ్లీ పరీక్షలు పెట్టాలని అభ్యర్థించారు. అందువల్ల ఈనెల 8 వ తేదీ ఉత్తర్వులు పంపించారు ఈ పునః పరీక్షలకుసంబంధించిన వివరాలు ప్రభుత్వం ఆయా విద్యాసంస్థాధికారులకు పంపించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతూన్నట్టి విద్యాసంస్థల అధికారుల నుండి ఈ వివరాలు తెలుసుకోవచ్చునని, ఈ పౌకర్యం ఇచ్చే సంవత్సరం నుండి వుద్దేశించినదని కమిటీ తెలియజేస్తున్నది.

ఆసియా - ఆఫ్రికా చలన చిత్రోత్సవాలు

ఆంధ్ర రాజధానిలో ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మే 19

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ తాపీ చాణక్య అధ్యక్షతన జరిగిన ఆసియా-ఆఫ్రికా చలనచిత్రోత్సవాలకు వ్యవసాయశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

జంటనగరాల యువజనోత్సవాల సందర్భంలో నిన్నరాత్రి ఈ చలనచిత్రోత్సవాలు ఏర్పాటు చేశారు.

యువకులు తమ ఉత్సాహాన్ని ఇలాంటి జాతీయ నిర్మాణ కార్యకలాపాల వైపు మళ్ళిస్తున్నందుకు శ్రీ రామచంద్రారెడ్డి వారిని అభినందిస్తూ ప్రసంగించారు. ఇలాంటి ప్రదర్శనలు ఒకరి కొకరు, ఒక దేశాన్ని మరొక దేశం, అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయని మంత్రి ఉద్ఘాటించారు.

అంతకు ముందు ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ అబిద్ అలీ మాట్లాడుతూ, ఆసియా ఆఫ్రికాల మధ్య సమైక్యతను, స్నేహభావాన్ని పెంపొందించడానికి విశ్వశాంతికోసం, ఈ చలన చిత్రోత్సవాలు ఎంతో తోడ్పడుతాయని ఉద్ఘాటించారు.

అధ్యక్షుడు శ్రీ చాణక్య మాట్లాడుతూ ఇలా అన్నారు:

ఇతర విశేషాలతో పాటు చిత్రాలను తయారుచేయడంలో యువజనులకు ప్రముఖ పాత్రవున్నది చలనచిత్రాలకు సంబంధించిన సాంకేతిక పరికరాలను తయారు చేయడంలోను, ఆరు బయట జరిగే షూటింగులలో కొన్ని రీళ్ళు తీయడం చేయడానికీ, పాత్రధారుల్లో యువకులు సరళంగా పనిచేస్తారు. ఒకవైపు సాంఘిక, ఆర్థిక రంగాలలో శ్రద్ధ వహించి చొరవతో పనిచేస్తూనే చలన చిత్ర రంగంపై పూడా వారు తమ దృష్టి మళ్ళించి అదే చొరవతో పనిచేయడానికి రావలసిందిగా వారిని ఆహ్వానిస్తున్నా," అన్నారు శ్రీ చాణక్య.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ అతిథులకు స్వాగత వచనాలు పలికారు.

ఆ తరువాత కొన్ని భారతీయ డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శించారు.

ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి ఆర్థికపరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

ఇలాంటి ప్రదర్శనలు ఒకరి కొకరు, ఒక దేశాన్ని మరొక దేశం, అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయని మంత్రి ఉద్ఘాటించారు.

ప్రధాని నెహ్రూపట్ల ఇజ్రాయిల్ అపచారం

గాజా, మే 19

భారత ప్రధాని నెహ్రూ గాజా నుండి, ఒక ఐరాస విమానంలో గాజా వస్తుండగా, రెండు ఇజ్రాయిల్ విమానాలు వారి పట్ల అగౌరవంగా ప్రవర్తించాయని వెల్లడయింది.

ప్రధాని నెహ్రూ గాజా రావడం పట్ల తమ అసమ్మతి సూచకంగానే ఇజ్రాయిల్ వారు ఈ చర్యకు పూనుకున్నారని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధికారవర్గాల వ్యాఖ్య

ఈ అల్లరికి పూనుకున్న ఇజ్రాయిల్ విమానాలు గాజా సరిహద్దులనుకూడా అతిక్రమించాయని తెలిసింది.

గాజాప్రాంతంలో యుద్ధవిరమణ పర్యవేక్షక బాధ్యతను నిర్వహిస్తున్న ఐరాస ఈ ఘటనను ఖండిస్తూ ఇజ్రాయిల్‌కి నిరసనపత్రం పంపగలదని అనుకుంటున్నారు.

గాజా ప్రాంతంలో యుద్ధవిరమణ పర్యవేక్షక విభాగాలను నిర్వహిస్తున్న ఐరాస సైన్యంలోని భారతీ పటాలాలను నెహ్రూ సందర్శించారు.

గాజా కాసనసభా భవనంలో ప్రధాని నెహ్రూకు ఘనమైన స్వాగతం జరిగింది.

దిగ్భ్రాంతి చెంద వలసిన అవసరం లేదని ఐక్

లిస్బన్, మే 19

"శిఖరాగ్ర సమావేశం విఫలమయినందుకు దిగ్భ్రాంతి చెందవలసిన అవసరంగానీ నిస్పృహచెందవలసిన అవసరంగానీ లేదని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో అన్నారు.

పారిస్‌నుండి స్వదేశం తిరిగి పోతూ ఆయన లిస్బన్‌లో ఆగారు.

తన గౌరవార్థం లిస్బన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంవారు, వారికుటుంబాలూ జరిపిన ఒక విందులో ప్రసంగిస్తూ ఆయన యింకా ఈ దిగువ విషయాలు తెలిపారు:

సోవియటు దేశంతో వ్యవహరిస్తున్నప్పుడు ఇటువంటి అనుభవాలు గతంలోకూడా ఉన్నాయి. అందువల్ల దిగ్భ్రాంతి చెందడానికి బదులుగా, ఆత్మవిశ్వాసంతో, శాంతికోసం, న్యాయంకోసం, స్వేచ్ఛకోసం ఇంకా ఎక్కువగా కృషిచేయాలి.

ఐసెన్‌హోవర్‌కి లిస్బన్‌లోఆయిదు లక్షలకు పైబడిన ప్రజలుఘనమైన స్వాగతమిచ్చారు

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ భేంగుళూరులోని భారత ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు.

కృశ్చేవ్‌పై అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ ఆరోపణ

పారిస్, మే 19

అట్లాంటిక్ కూటమి కార్యవర్గం నేడొక ప్రత్యేక సమావేశం జరిపి, శిఖరాగ్ర సమావేశ వైఫల్యానికి కారణం కృశ్చేవ్ వైఖరే అని ఆరోపిస్తూ ఒక ప్రకటన చేసింది. బ్రిటిష్, అమెరికా, ఫ్రెంచి, జర్మనీ విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

కత్తిరింపులు

"ఘోరమైన తప్పిదం"

శిఖరాగ్ర సమావేశం విఫలమైంది. అందుకు బాధ్యులెవరనే విషయంలో అనేక వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆ విషయమై మన దేశంలోని ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "టైమ్సు ఆఫ్ ఇండియా" మే 18 వ తేదీన వ్రాసిన సంపాదకీయంనుండి కొన్ని ముఖ్యాంశాలను దిగువనిస్తున్నాం.

"ప్రధాన ఘటనను ఏ విధంగా పరిశీలించినా, మే 5 వ తేదీన కృశ్చేవ్ సుప్రీం సోవియట్ ముందు ఆ విషయాన్ని హఠాత్తుగా వెల్లడించిన తీరు నుండీ అమెరికా ప్రభుత్వం తప్పనిసరి తప్పు చేస్తూనే వున్నదని చెప్పక తప్పదు.

"వాస్తవానికి తన దురవగాహనకు ముఖం దాటు వేసుకోవాలని ప్రయత్నించటం బహుశా సహజం. ఏమైనా వైమానిక గూఢచారిత్వం జరపడమే తన విధేయాంగ విధానంలో భాగం అనేవరకూ పోవటమా? నాలుగు సంవత్సరాల నుండీ యీ పని జరుగుతోందనీ, ఇకముందు కూడా దీనిని సాగుతుందనీ చెప్పవలసిన అవసరమేమికలిగింది?.....

"సోవియట్ యూనియన్ అతి రహస్యంగా వున్నందున, ఐసెన్‌హోవర్ 'స్వేచ్ఛా విమానయాన' ప్రతిపాదనలను అంగీకరించనందున తన గూఢచారత్వం అవసరమైనట్లు తప్పుపడుతున్నారు అమెరికా పూనుకోవడం దానికి ఎక్కువైంది. విమాన గూఢచారత్వాన్ని తన విధానంగా ప్రకటించటం, ద్వారా దానికొక మర్యాదకరమైన ముసుగు తగిలించటం సిగ్గుమాలినది. సోవియట్ యూనియన్ వెలపల అనేకమందిని అరెస్టుచేసి తుల్లి చేసింది.

"కృశ్చేవ్ సహజంగా కోపి, ముందుదుకు పదజాలాన్ని ప్రయోగించినా, విమానోదంతంలో ఆయన మాటలు రాజకీయ వ్యతిరేకంగా లేవు. నిజానికి అమెరికా ప

డాక్టర్ డిగ్రీ పొందండి!
ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజిద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును.
ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homeopathic College (vav) JULLUNDUR CITY

ప్రకటన

కృష్ణాజిల్లా ఆఫీషియల్ రిసీవరుకోర్టు, బందరు.
ఐ. ఓ. నెం. 15 మరియు 16/57
బందరు సబుకోర్టు ఐ. పి. నెం. 18/54 మరియు 10/55.
చెఱువు నాగేశ్వరస్వామి, పోట మర్రి లక్ష్మీనారాయణ పిటీషనర్లు.
ఎదిరి
పట్టంశెట్టి కోటిరయ్య — యిన్సాల్వెంటు.

1920 వ సం॥ 5 వ ఆక్టు, 64 వ సెక్షను ప్రకారం తమయొక్క ఆస్తులను బుజువుపరుచుకోనటువంటి పై చెప్పిన యిన్సాల్వెంటుయొక్క క్రెడిటర్లు, 1960 వ సం॥ 6 వ నెల, 6 వ తేదీలోగా తమయొక్క ఆస్తులను బుజువుపర్చుకొనవలెను. తప్పినయెడల, వారల యొక్క ఆస్తులను గమనింపకయే, పైనలు డివిడెండు పంచిపెట్టబడును. సదరు యిన్సాల్వెంటు చనిపోయినందున, క్రెడిటర్లు, ఆయన వారసులు, పై నుదహరించిన తేదీలోగా, ఆస్తి అస్తుల స్టేటుమెంటు మా కోర్టులో దాఖలు చేయవలయును, అట్లు దాఖలు చేయనియెడల భారం చెప్పనట్లు యెంచి వ్యవహరించబడును.
(సం) యస్. వి. నారాయణమూర్తి,
ఆఫీషియల్ రిసీవరు, కృష్ణాజిల్లా.

ప్రకటన

నా క్లయింటు పి॥ గో॥ జిల్లా, నర్సాపురం తాలూకా కవిటం గ్రామ కాపురస్థులైన, గొడ్డాదరామన్నగారి భార్య వెంకమ్మ నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునదేమనగా.

నాక్లయింటు భర్త గొడ్డాదరామన్న యిప్పటికి సుమారు సం॥ 1 ము నుండి అనారోగ్యము వల్ల బాధపడుచున్నూ, మన స్తిమితములేని సాధుస్వభావము గలిగి ఆయనకు, నాక్లయింటుకుజాయింటుగా వుండుచున్న చర, స్థిరాస్తులను ఆప్పాలూ వరశింహమూర్తి గ్రామము వారికు యితర తాలూకాలలోవున్న తన స్నేహితుల ప్రోత్సాహ దుస్సలహాలపై న రామన్నగారిచేత చేబదుళ్ళు క్రయ అగ్రిమెంట్లు క్రయముల, హామీ పత్రాలు వగైరాలు వ్రాయించుచున్నట్లు తెలియ వచ్చినదగాన, అవి అన్నియు చెల్లనేరవని యిందు మూలముగా తెలియజేయడమైనది.
జి. జగపతిరాజు, ఎడ్వొకేట్,
నర్సాపూర్, ప. గో. జిల్లా.

టెండరు నోటీసు

చింతలపూడి పంచాయతీకి ఈదిగువ చూపబడిన పైజుగల వీధి లాంతర్లు సప్లయి చేయుటకుగాను 30-5-60 తేదీ సా॥ 4 గంటలవరకు సీలు చేయబడిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికల్ల తీసుకొనబడును. కావలసిన వివరములు పంచాయతీ పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
వివరము: 12" × 14" పైజు గల అద్దములతో, కళాయిరేకుతో అమర్చబడిన లైట్లు, దానికి సరిపడు యినుప చట్రము, ఆయిల్ టాంకు, షెర్‌వుడ్ No. I బర్నరు, చిమ్నీ, వత్తితో సహా కావలసిన సంఖ్య: 20, డిపాజిట్టు: రు 25 లు.
(సం.) డి. బాలప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
చింతలపూడి - 18-5-60.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
పనిపేరు :- విజయవాడ గవర్నమెంటు ఆస్పత్రి ఆవరణలో 100 పడకల భవనము కట్టుట.
పై సదువారించిన పనికి సీలు చేసిన టెండర్లు యల్. యస్. ఘారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే, వారి ఆఫీసులో ది. 21-6-1960 తేదీ సాయంత్రం గం 4-00 ల వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు వారికి దరఖాస్తు పెట్టుకో వలయును.
1. టెండరు ఫారముల ఖరీదు రు. 10-20 న.పై. 2. ప్రథమ ధరావతు రు. 11000/- 3. అదనపు ధరావతు రు. 11000/- 4. టెండరు ఫారములు కావలసు దరఖాస్తులు ఆఖరు తేదీ 10—6—1960.
(సం) సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు.

రేడియో

ఆదివారం, మే 22

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని 7-0 తె. వా; 7-15 సంస్కృతకార్యక్రమము (వి. రి); 7-30 జపిత్ లతీఫ్; సితార్; 7-45 సంగీత శిక్షణ; 8-0 అం. వా; 8-15 హిం. వా; 8-30 ఇండియన్ మ్యూచ్యూన్స్: 8-45 సుబ్బు సంగీత్; 9-0 'బచ్చోకీలియే' పిల్లలకు; మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-0 రంగమల్లి; 1-30 విశ్వవిద్యాలయాలకు (వి. రి); 1-50 తె. వా; 2-0 హిందూస్తానీ శాస్త్రీయ సంగీతము; 2-10 ఉ. వా; 2-20 బాలవినోదం, చిన్నపిల్లల కార్యక్రమ; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 'నగరవాణి'; 7-0 తె వా; 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 నాటిక (ఉస్తాద్); 8-0 చిత్రసీమ; 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 జపిత్‌తీఫ్: సితార్ 9-0 అం. వా; 9-15 ఉ. వా; 9-30 సుఖ్ సంగీత్; 9-40 జపిత్ లతీఫ్: సితార్; 10-0 మాళవికా కానన్: భయాల్ నాయకీ కానడా; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని 7-0 తె. వా; 7-15 సంస్కృతకార్యక్రమము (వి. రి); 7-30 జపిత్ లతీఫ్; సితార్; 7-45 సంగీత శిక్షణ; 8-0 అం. వా; 8-15 హిం. వా; 8-30 ఇండియన్ మ్యూచ్యూన్స్: 8-45 సుబ్బు సంగీత్; 9-0 'బచ్చోకీలియే' పిల్లలకు; మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-0 రంగమల్లి; 1-30 విశ్వవిద్యాలయాలకు (వి. రి); 1-50 తె. వా; 2-0 హిందూస్తానీ శాస్త్రీయ సంగీతము; 2-10 ఉ. వా; 2-20 బాలవినోదం, చిన్నపిల్లల కార్యక్రమ; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 'నగరవాణి'; 7-0 తె వా; 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 నాటిక (ఉస్తాద్); 8-0 చిత్రసీమ; 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 జపిత్‌తీఫ్: సితార్ 9-0 అం. వా; 9-15 ఉ. వా; 9-30 సుఖ్ సంగీత్; 9-40 జపిత్ లతీఫ్: సితార్; 10-0 మాళవికా కానన్: భయాల్ నాయకీ కానడా; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - బి

42.02 మీ (7140 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ.
30.86 మీ (9720 కిలోహెర్జ్)
మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ ఎ వలె; 2-10 శాస్త్రీయ సంగీతం; 2-20 హైద్రాబాద్ ఎ వలె
60.12 మీ (4990 కిలోహెర్జ్)
సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 వి. అంకయ్య; 8-0 హైద్రాబాద్ ఎ వలె; 9-15 జాతీయ ప్రసంగ కార్యక్రమము; 9-30 హైద్రాబాద్ ఎ వలె; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, మే 20

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు		
తులము పాత	183	0 0
కొత్త	182	0 0
వరహము	89	4 0
కేజీ: 100 తులములకు	222	0 0
తులము	2	4 6
ధాన్యం ధరలు		
14 పౌండ్లకు క 30/-	30	8 0
కంకనన్నాలు	27	8 0
12 పౌండ్లకు	26	12 0
తక్కువ	26	8 0
తరుగు	26	8 0
నియ్యం ధరలు		
14 పౌండ్లకు	70	0 0
కంకనన్నాలు	64	0 0
12 పౌండ్లకు	62	0 0
తక్కువ	60	0 0
తరుగు	60	0 0
అపరాల ధరలు		
అనుములు 240 పౌం	46	12 0
బఠాణీలు 44-8-0	47	0 0
పచ్చిపెసలు (మాగాణి)	47	0 0
పచ్చిపెసలు 280	46	0 0
పచ్చిపెసలు (పొట్టు)	42	8 0
పెసర్లు (కోళ్ళగోళి) 40/-	43	0 0
పెసర్లు (పంచాలు)	36	12 0
పనిదాలు 25 పౌండ్లకు	46	0 0
తులములు 40-0-0	43	0 0
తమలపాకులు	47	8 0
కందిపప్పు (పుయ్యూరు)	118-	2-6
గొబ్బరికాయ పచ్చి	38	10 0
కొబ్బరి తుమలు	6-0-0	7 0 0
కొబ్బరి ,,	5-8-0	9 0 0
అల్లం ,,	24 0 0	29 0 0
ఎండు మిరప	1-4-0	1 5 0
పింకకుండు (మ)	8 0-0	12 12 0
ఉప్పులపాడు ,,		24 0 0
కొబ్బరినూనె వస్త్ర 177 పౌం		
బంగాళదుంప	75	8 0
గోధుమ	77	0 0
పూసపప్పు	20	0 0
క 160 పౌండ్లు	25	8 0
గొబ్బరికాయలు 1000	174	0 0
కంచులు 100	140	0 0
,, ఫార్వర్డు (మే)	126	8 0
తవుడు (2వ పట్టు)	14	0 0
,, (3వ పట్టు)	15	0 0

పోలీసు అత్యాచారాలు కూడా బందిపోట్లు ప్రబలటానికి కారణం

రహస్యం వైటపడుతుందని వినోబాజీయాత్రకు పోలీసుల ఆటంకాలు

[ఆచార్య భావేతో పర్యటిస్తున్న ఐ. పి. ఎ. ప్రత్యేక విలేకరి]

ఆగ్రా, మే 18

బందిపోటు దొంగల్లో హృదయపరివర్తనం తీసుకొనివచ్చి, వారు తిరిగి మామూలు పౌరులుగా జీవించేటట్లు చేయడానికి ఆచార్య వినోబాభావే ప్రారంభించిన అపూర్వమైన ఉద్యమం దేశప్రజలను ఆకర్షించుతోంది. అయితే నేడున్న మన పరిపాలనాయంత్రం ఏ సమస్యపైన అయినా ఎంతవరకు అనధికార సహకారాన్ని తీసుకొనగలదనేదే పెద్ద సమస్యగా వుంది.

ఆచార్య వినోబాభావే విసుగు నిరామయంలేకుండా సాగించుతున్న కృషిని దగ్గరగా వుండి చూసేవారికి తిప్పని సరిగా ఒక బాధకలుగుతుంది. అదేమంటే చంబల్ లోయ ప్రాంతంలో ఆయన సాగించుతున్న శాంతి యాత్రవిధ్వంసం చేయబడటం.

ఉత్తర ప్రదేశ్‌లోనూ, మధ్యప్రదేశ్‌లోనూవున్న పోలీసు అధికారులు, రాజకీయ నాయకులూ వివిధ దొంగలముఠాల్లో గల వైముఖ్యాలను అవకాశంగా తీసుకొని ఇప్పటివరకూ స్వప్రయోజనాలు పొందుతూ వస్తున్నారు. కొత్తగా రాజకీయంగా ప్రవేశించినవారు కూడా ఈ దొంగల అండను సంపాదించుకునేందుకు తంటాలు పడుతున్నారు. కడకు వీరంతా కలసి దొంగలముఠాలకు అలవాలమైన చంబల్ ప్రాంతంలో ఆచార్య వినోబా పాదయాత్రను అది ప్రారంభంకాకముందే విఫలం చేయడానికి పూనుకున్నారు.

అయినప్పటికీ ఆచార్య భావే తన యీ పర్యటనలో గత కొన్ని నెలలుగా పోలీసులు సాగించుతున్న అత్యాచారాల విషయమై తనకు వస్తున్న వార్తల నిజానిజాలను స్వయంగా పరిశీలించి తెలుసుకునేందుకు ప్రయత్నించుతున్నారు.

పోలీసుల అత్యాచారాలు

పోలీసులు సాగించుతున్న ఘోరమైన అత్యాచారాల మూలంగానే తాము తప్పనిసరిగా ఈ వృత్తిని స్వీకరించవలసి వచ్చిందని బందిపోటు దొంగలు అంటున్నారు. చంబల్ లోయ ప్రాంతంలో వున్న ప్రజలకూడా ఆచార్యభావేకు లేఖలు వ్రాశారు. దొంగలను వేటాడుతున్నామనే పేరుతో సాయుధ పోలీసులు తమపై విపరీతమయిన జులుమును ప్రయోగించుతున్నారని తెలుపుతున్నారు. వినోబా శిష్యులు ఈ ప్రాంతంలో తిరిగి సామాన్యప్రజలను కలుసుకొని మాట్లాడారు. వారు బందిపోటు దొంగలముఠా నాయకులనుకూడా కలుసుకొన్నారు వారి నివేదికలు వినోబాకు అందడంతో పోలీసు అధికారులు, పాలనాధికారులూ కొంతకంగారుపడ్డారు. పోలీసులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించి అవిధంగా తమ పబ్బం గడుపుకోడానికి సాంఘికకక్షలు వ్యతిరేక వినోబా పర్యటనను ఉపయోగించుకో జూస్తున్నారని అధికారులు ఇప్పుడంటున్నారు.

అయితే నిజమేమిటో తెలుసుకోవడం కొంచెం కష్టంగానేవుంది. అయితే యిక్కడున్న యథార్థ పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించితే కొన్ని విషయాలు మాత్రం స్పష్టంగా కనపడతాయి. బందిపోటు దొంగలముఠాలను నిర్మూలించాలనే కార్యక్రమాన్ని పోలీసులు గత పది సంవత్సరాలుగా ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కొనసాగించుతూనే వున్నారు. అనేకమంది బందిపోటు దొంగల ముఠా నాయకులు చంపివేయబడ్డారు. అనేకవందల మందిని అరెస్టు చేశారు. అయినప్పటికీ ఎనిమిదివేల చదరపు మైళ్ళ విస్తీర్ణం గల చంబల్ లోయ ప్రాంతంలో యింకా దాదాపు ఏడు వందలమంది బందిపోటుదొంగలున్నట్లు తెలుస్తోంది. కొన్ని కోట్ల రూపాయలను ఖర్చుపెడుతూ బలమైన సాయుధ పోలీసు బలగాలు ఈ ప్రాంతాల్లో దొంగలను పట్టుకోవడానికి తిరుగుతున్నప్పటికీ దొంగలు తమ దొపిడీలను, భయానీలను యథేచ్ఛగా కొనసాగించగలుగుతున్నారు. అంటే కాదు; తమ ముఠాల్లో చనిపోయిన వారి, అరెస్టయినవారి స్థానాలను కొత్తవారితో నింపగలుగుతున్నారు. అందువలన దొంగల బెడదను పోలీసు బర్యలు కొంతవరకు తగ్గించగలవేగాని అసలు సమస్యను పరిష్కరించేదిగా కనపడటంలేదు. ఎందువల్ల నంటే; ఈ ప్రాంతంలో యీ సమస్య ఢిల్లీ సుల్తానుల కాలంనాటినుండీ వుంది.

దారిద్ర్యమే బందిపోటు ముఠా లేర్పడటానికి కారణం

ఈ ప్రాంతంలో ఎవరితో ఈ సమస్యను గురించి మాట్లాడినా వారు ఒక విషయం చెపుతారు. ఇక్కడ వారు బందిపోటుదొంగతనాన్ని తమ వృత్తిగా స్వీకరించడానికి ప్రధాన కారణం వారి దారిద్ర్యస్థితే.

ఆగ్రా, ఎత్వా జిల్లాలో యమునా, చంబల్, నదులు సెకందుకు 11 ఘన అడుగుల నీళ్ళను తుడిచిపెట్టుకొనిపోతున్నదని అధికార నివేదికలు తెలుపుతున్నాయి. ఈ ప్రాంతంలోని భూమిలో 25 శాతం మాత్రమే సాగుకు అనుకూలంగా వుంది. ఎక్కడచూసినా పావుశాతకరానికి మించి భూకామతం లభ్యంకాదు. పని కల్పించేందుకు ఈ ప్రాంతంలో కుటీర పరిశ్రమలు అసలే లేవు. ఇక్కడ కష్టపడగలిగిన వారంతా తరతరాలుగా బందిపోటు దొంగతనాల మీదనే తమ జీవనానికి ఆధారపడుతున్నారు.

ఈ వృత్తినుండి వారిని మాన్పించాలంటే వారికి నేరే ఉపాధులను కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవడం ఒక్కటేమార్గం. ఆ ప్రాంతంలో సారవంతమైనమట్టి కొనిపోకుండా తగిన చర్యలను తీసుకోవాలి. వ్యవసాయాన్ని అభివృద్ధిపరచాలి. ఇతర ప్రాంతాలతో సాంఘిక సంబంధాలను నెలకొల్పేందుకు రోడ్లను నిర్మించాలి. ఇదంతా జరగాలంటే పెద్ద ఖర్చుతో కూడుకొన్న ప్రణాళికను అమలు పరచవలసి వున్నమాట నిజమే. అయితే యిప్పుడు యింతకంటే హెచ్చుగానే పోలీసుల కోసం ఖర్చుపెడుతున్నారు. ప్రభుత్వం యింత ఖర్చుపెట్టి ప్రజలకు శాశ్వతమైన రక్షణను కలిగించే కంటే అసలు సమస్యా పరిష్కారానికే పూనుకోవడం అవసరం.

బందిపోటు దొంగలను వేటాడేందుకు పోలీసులు అనుసరించుతున్న పద్ధతులవలన మంచి ఫలితాలకంటే చెడు ఫలితాలే హెచ్చుగా కలుగుతున్నాయి. నిజానికి తీగావున్న పొరుగులకూడా పోలీసులఅత్యాచారాలవలన బందిపోటు దొంగలుగా మారిన ఉదంతాలు చాల తెలిసినాయి.

బందిపోటు దొంగల ముఠా నాయకులు తమ ప్రయోజనాల కోసం ప్రజల్లో గల శుభత్వాలను కూడా వినియోగించుకోవడం కద్దు. పోలీసులు కూడా తమ స్వప్రయోజనం కోసం ఇవే పద్ధతులను అనుసరించుతున్నారు. బందిపోటు దొంగలముఠా నాయకులు డబ్బుయివ్వడం, వారి ఎన్నికల ఖర్చులను భరించడంద్వారా కొంతమంది స్థానికరాజకీయ నాయకులను తమ స్వాధీనంలో వుంచుకుంటున్నారు.

అందువల్లనే ఆచార్య వినోబా ఆగ్రాలో మాట్లాడుతూ యిలా అన్నారు:

"ఎవరు బందిపోటుదొంగో, ఎవరు కాదో- నేనేకాదు ఎవ్వరూ-ఇప్పుడు చెప్పగల స్థితిలోలేరు. ఎవరో ఒకరిని బందిపోటు దొంగని ప్రజలు అనవచ్చు. కాని కనపడని బందిపోటు దొంగలు వేలేవున్నారు. చేవునికిమాత్రమే వారిసంగతి తెలుసు."

పోలీసుల సహకారం లేదా?

బందిపోటు దొంగలను ఆవృత్తినుండి మార్పించడానికి ఈనాడుఆచార్య వినోబా ప్రయత్నించుతున్నారంటే పోలీసు అధికారులూ, పాలనాధికారులూ యింతవరకూచేసినపని సఫలం కాలేదనేది అందరికి స్పష్టమవుతున్నది. దీనిని పోలీసు అధికారులు వీరో అవమానంగా భావించుతున్నారు. అందువలన వారు ఈ ప్రాంతంలో తమ నిర్బంధ విధానాన్ని ఇటీవల అధికం చేశారు. ఆచార్య వినోబాకు లొంగిపోయి నంతమాత్రానవారికి శిక్షలుతప్పవని బెదరించుతున్నారు. పోలీసు అత్యాచారాలను గురించి సర్వోదయ కార్యకర్తలకు నిజం చెప్పకుండా చేయడానికి యత్నిస్తున్నారు. బందిపోటు దొంగలూ ఆచార్య భావేకు నిజమయాలు చెపుతారేమో భయపడుతున్నారు. వారికి ఆధునిక ఆయుధాలు ఎవరివ్వగా లభ్యమవుతున్నాయో, ముంగు ముంగుగా పోలీసులు వచ్చేవిషయం వారికి ఎలా తెలుస్తున్నదో ఆయనకు తెలుస్తుందని పోలీసు అధికారులు కంగారుపడుతున్నారు. నిజం తెలిస్తే వినోబా పూనుకోనేదనిషకాదని వారికి తెలుసు. ఆయన సామాన్యుడు కాదనీ, ఆయన వాణి దేశప్రజలకే గాక, [illegible] అధికారులకే అంగుతుందని వారికి తెలుసు.

ఆచార్య వినోబా ప్రయత్నాలకు అధికారుల నిజమైన సహకారం ఎంతవరకు లభ్యంకాగలదో వేచి చూడాలి.
(ఐ. పి. ఎ)

ఆచార్యవినోబా యాత్ర

కరేరా (మధ్యప్రదేశ్), మే 18

గ్రామానంద తొమ్మిది మైళ్ళభూరం నడిచి, ఈరోజు ఉదయం ఇక్కడికి ఆచార్యవినోబా భావే చేరుకున్నారు.

బందిపోటు దొంగలకు బాగా స్థానికరానావున్న మొరేనా జిల్లాలో ఆయన అయిదురోజులపాటు పర్యటించారు:

బహిండా జిల్లాలో ఆయన సందర్శించవలసిన మొదట గ్రామం కరేరాకు చేరేముందు ఆచార్య భావే ఉదయపురలో ఒక ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన చేశారు.

కరేరా చేరగానే ఆచార్యభావే ప్రార్థనాసమావేశంలో ప్రసంగించారు.

ఇదిఇలావుండగా ఆచార్యవినోబా శిబిరానికి చెందిన ఒక సీనియర్ సభ్యుడు దొంగల ముఠాకు చెందిన ప్రముఖ నాయకులతో సంబంధాలను పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

రూపా సుతారు, లచ్చి ముఠాకు చెందిన దొంగలంతా ఆచార్య వినోబాకు లొంగిపోవడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నదని వినోబా శిబిరసభ్యులొకరు పత్రికలవారితో చెప్పారు.

రూపా దొంగల ముఠాకు చెందిన ఇద్దరు దొంగలు నిన్న వినోబాను కలుసుకుని మాట్లాడారు. ఆ తరువాత వారు తమ సహచరులతో సంప్రతించేందుకు తిరిగి వెళ్ళిపోయారు.

పరంగల్లు వైద్యకళాశాల ప్రిన్సిపాల్

హైద్రాబాదు, మే 19

వరంగల్లు వైద్యకళాశాలకు డా. టి. లక్ష్మీనారాయణను ప్రిన్సిపాల్‌గా నియమించారు. వీరు ప్రస్తుతంఇక్కడ కళాశాలలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. వీరు మద్రాసు రాష్ట్రంలో వైద్యశాఖ డైరెక్టరుగా పనిచేసినవారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖాధిపతికూడ అనుభవం గడించినవారు.

ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంవారు భారత రిజర్వు బ్యాంకులో భాగా తెలిసారు.

గుంటూరు మున్సిపలు ఎన్నికలు

గుంటూరు, మే 20

గుంటూరు మున్సిపల్ ఎన్నికలు ఈ క్రింద తెలియజేసిన తేదీలలో జరుపుటకు నిశ్చయించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

1960 జూన్ 1, 2, 3 తేదీలలో నామినేషన్లు; జూన్ 4 వ తేదీన స్క్రూటినీ, జూన్ 27 వ తేదీన పోలింగ్.

హామెర్‌షెల్డ్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

జోరవ తీసుకోవడం మంచిదే. కాని ఇప్పుడటువంటి పరిస్థితి ఏర్పడిందని కోవడంలేదు. అటువంటి విషమ పరిస్థితి ఏర్పడబోదనే ఆశిస్తున్నాను.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం గురించి, నిరాయుధీకరణను గురించి ఐరాస ప్రయత్నాలు మరింత వెగంగా యగేడి ప్రస్ఫుటమని హామర్‌షెల్డ్ అన్నారు.

ఐరాస వర్గాల్లో హర్షం

ప్రపంచ సమస్యలపై పరిష్కారానికి ఐరాస ఇంకా ఎక్కువ గౌరవంతో కృషిచేయాలని హామర్‌షెల్డ్ అన్న మాటలకు ఐరాస ప్రతినిధి వర్గాలు హర్షం తెలిపాయి.

చిన్న చిన్న ప్రమాదాలవల్ల నేడు మహాయుద్ధమే రాగలదని హామర్‌షెల్డ్ చేసిన హెచ్చరిక ప్రధాని నెహ్రూ, అధ్యక్షులు టిటోలాంటి వారి హెచ్చరికలకు అనుగుణంగా వున్నదని అంటున్నారు. భద్రతాసమితిలో సోవియట్ ఫిర్యాదు ఓడిపోవడం ఖాయమని ఐరాస వర్గాల్లో అప్పుడే ప్రచారం బయలుదేరింది. అమెరికానగుక విమానయాన స్వేచ్ఛావాదాన్ని ప్రతిపాదిస్తే మెజారిటీ ఓటుతో నెగ్గగలదనికూడా ప్రచారం జరుగుతూంది.

హైద్రాబాదు, మే 20

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ కార్యకలాపాలను విచారించడానికి నియమించబడనున్న ఉన్నతాధికార విచారణ సంఘానికి రోడ్డు రవాణా జాతీయకరణ సమస్యను పరిశీలించే అధికార మివ్వాలని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ బి. వై. నారాయణ నేడొక ప్రకటన చేశారు.

ఇలా అన్నారు:

"పరోక్ష దేశంలో గూఢచార కార్యకలాపాలు కొనసాగించబడుతున్నాయని ఎవరైనా అంటే, శిఖరాగ్ర సమావేశం యొక్క ఉపయోగమేమిటి? అశక్తమైనా టీపార్టీయా?" అని ప్రశ్నించారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చర్చలు

శ్రీ నంబూద్రిపాద్ వివరణ

త్రివేండ్రం, మే 19

భారత కమ్యూనిస్టుపార్టీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు సంబంధించినంతవరకు, హామపట్టి, ప్రజాస్వామికోద్యమ పాత్రను గూర్చి తమ వైఖరి ఎలా ఉండాలి, దేనికి ప్రాధాన్యం ఇవ్వాలనే విషయమై భేదాభిప్రాయాలుఉన్నట్లు కలకత్తాలో జరిగిన జాతీయ సమితి చర్చలలో వ్యక్తమైందని చెప్పారు.

సమితి రెండు అంశాలను అంగీకరించిందని తెలియజేశారు: (1) కాంగ్రెస్ ప్రభుత్వాల విధానంలోని అభివృద్ధికర ధోరణులకు - అంటే భూసంస్కరణలు, పారిశ్రామికీకరణకు ప్రాధాన్యం ఇవ్వడం, ప్రభుత్వ రంగం నిర్వహించదగు పాత్ర వగైరాలకు-వ్యతిరేకంగా కాంగ్రెసులోపల, బయట అభివృద్ధి నిరోధక శక్తులు పోరాటం సాగిస్తున్నాయి. దీనిని వామపక్ష ప్రజాస్వామికోద్యమం ఎదుర్కోవలసిన అవసరం వుంది. (2) అభివృద్ధి నిరోధకశక్తులకు వ్యతిరేకంగా జరిగే యీ పోరాటం, కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని సడలించడానికి దారితీయకూడదు.

వైఖరిలోను, ప్రాధాన్యం ఇవ్వడంలోను భేదాభిప్రాయం ఎక్కడ ఉన్నదంటే, ఈ రెండు ధోరణులను ఖచ్చితంగా యెలా సమన్వయించాలనే విషయంలోనే, ఈ ద్విముఖ ఉద్దేశాన్ని సాధించడానికి అత్యుత్తమ మార్గాలను, సాధనాలను రూపొందించవలసి ఉందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

ఈ యావత్తు విషయాన్ని పార్టీ మహాసభలో చర్చించడం అవసరమనే నిర్ణయానికి తాము వచ్చినట్లు తెలియజేశారు.

మహాసభలో అమృతసర్ తీర్మానాన్ని కూడ సమీక్షిస్తారా అని అడుగగా, "అమృతసర్ తీర్మానమని ప్రసిద్ధిగాంచిన తీర్మానాన్ని ఇంతవరకు ఎవరూ సవాలు చేయలేద"ని జవాబిచ్చారు.

భారత-చైనా సరిహద్దుసమస్యపై తమలో ఎలాంటి భేదాభిప్రాయాలూ లేవని తాను ఇతరులకి స్పష్టం చేశానన్నారు. ఆ భేదాభిప్రాయాలన్నీ మీరట్ సమావేశంలో పరిష్కారమైనాయని చెప్పారు.

కేరళ రాష్ట్రంలో ప్రజాస్వామికోద్యమ ప్రాంతీయ లేవదీయడానికి అవకాశమేమైనా ఉన్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా "అవకాశమేదైనా వుంటే ఆందోళన ఉంటుంది" అని జవాబిచ్చారు.

ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి, కేరళ విద్యా చట్టంలో వివాదగ్రస్తంగా ఉన్న పదకొండవ నిబంధనను సవరించాలనే ప్రతిపాదనను శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తావించారు. ఉపాధ్యాయులతోబాటు వెనుకబడిన తరగతుల ప్రయోజనాలకు భంగం కలిగించకుండా, తమ పార్టీ ఎంత పెద్ద పోరాటం అయినా చేయగోరుతున్నదని తెలియజేశారు. వీరి ప్రయోజనాలకు భంగం కలిగించే సవరణలను తమ పార్టీ ఖచ్చితంగా వ్యతిరేకిస్తుందన్నారు.

శిఖరాగ్ర సమావేశం

శిఖరాగ్రసమావేశంలో సోవియట్ ప్రధానమంత్రి నికిటా క్రుశ్చేవ్ తీసుకొన్న వైఖరి సరిఅయినదేనని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్లు తెలియజేశారు.

శిఖరాగ్ర సమావేశ వైఫల్యంపై కమ్యూనిస్టుపార్టీ తరఫున తాను ప్రకటన చేయజాలనని చెప్పారు. ఎందుకంటే ఈ విషయమై కమ్యూనిస్టుపార్టీ చర్చలు జరపలేదన్నారు. అయితే శిఖరాగ్ర సమావేశం జరగకపోయినందుకు, ప్రపంచంలో శాంతిని కోరే ఒక పోరాటంగా తాను చింతిస్తున్నానని చెప్పారు.

శిఖరాగ్ర సమావేశ వైఫల్యానికి బాధ్యులు ఎవరని మీ అభిప్రాయం? అని ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ ఇలా అన్నారు:

"ప్రపంచ సమస్యలపై పరిష్కారానికి విరాస ఇంకా ఎక్కువ గౌరవంతో కృషిచేయాలని హామర్‌షెల్డ్ అన్న మాటలకు ఐరాస ప్రతినిధి వర్గాలు హర్షం తెలిపాయి.

చిన్న చిన్న ప్రమాదాలవల్ల నేడు మహాయుద్ధమే రాగలదని హామర్‌షెల్డ్ చేసిన హెచ్చరిక ప్రధాని నెహ్రూ, అధ్యక్షులు టిటోలాంటి వారి హెచ్చరికలకు అనుగుణంగా వున్నదని అంటున్నారు. భద్రతాసమితిలో సోవియట్ ఫిర్యాదు ఓడిపోవడం ఖాయమని ఐరాస వర్గాల్లో అప్పుడే ప్రచారం బయలుదేరింది. అమెరికానగుక విమానయాన స్వేచ్ఛావాదాన్ని ప్రతిపాదిస్తే మెజారిటీ ఓటుతో నెగ్గగలదనికూడా ప్రచారం జరుగుతూంది.

లినాకు
ఏదీ సాటిరాదు
వెంట్రుకలను
వలుపు
చేయుటలో
ప్రసిద్ధిగాంచినది
హస్యుపాచ్చర్లు:
ది సౌరాష్ట్ర సుగంధి ఫ్యాక్టరీ
అహ్మదాబాదు - 1
సబ్ డిస్ట్రిబ్యూటర్లు:
స్పాకో జనరల్ ఏజెన్సీ,
పో. బా. 90, విజయవాడ-1
సబ్ ఏజెంటు: పి. చగన్‌లాల్ & బ్రదర్స్,
మెయిన్ రోడ్ - విజయనగరం.

"

నిరాహారదీక్ష సాగించే కాంధిశీకుల అరెస్టు

త్రిపుర ప్రభుత్వ చర్యపై శ్రీ భూపేష్‌గుప్త నిశిత విమర్శ

అగర్తలా, మే 19

ఒక నెలరోజులుగా నిరాహారదీక్షను సాగించుతున్న 46 గురు కాంధిశీకులను నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేసిన త్రిపుర పరిపాలకులను రాజ్యసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన శ్రీ భూపేష్‌గుప్త ఖండించారు.

తమకు పునరావాసం కల్పించాలనీ, ఇండ్లు కట్టుకోవడానికి రుణాలను మంజూరుచేయాలని పునరావాస డిపార్టుమెంటును యింకా అడ్డుపెట్టాలని కోరుతూ యీ 46 గురు ఏప్రిల్ 18 వ తేదీనుండి త్రిపురరాష్ట్ర ఐక్య కాంధిశీకుల కమిటీ నాయకత్వాన నిరాహార దీక్షను సాగించుతున్నారు.

శ్రీ భూపేష్‌గుప్త ఇక్కడొక విహారంగసభలో ప్రసంగిస్తూ, తూర్పు బెంగాల్ కాంధిశీకులకు పూర్తిగా పునరావాసం కల్పించేంతవరకూ పునరావాస డిపార్టుమెంటును వుంచాలని కోరారు.

నిరాహారదీక్షను సాగించుతున్నవారిని తమ దీక్షను ఉపసంహరించుకోమని విజ్ఞప్తి చేస్తూ సభలో ఒక తీర్మానం చేశారు. పునరావాస డిపార్టుమెంటును అలాగే వుంచేటట్లు ప్రభుత్వంపై వొత్తిడి తేవడానికి కాబినెట్ లంఘనోద్యమాన్ని ప్రారంభించాలని కూడా సభలో తీర్మానం చేశారు.

శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ట్రెజరీ

హైద్రాబాదు, మే 19

ప్రస్తుతం విశాఖపట్నంలో వున్న శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఈ నెల 23 వ తేదీ సాయంత్రానికి మూసివేసి ఆగస్టు నెల 4వ తేదీనుండి శ్రీకాకుళంలో కొత్త కార్యాలయాలు భవనంలో పని చేయడం ప్రారంభిస్తుంది.

షోలయార్ నదీప్రాజెక్టు

శ్రీ నంబూద్రిపాద్ వివరణ

తిరువనంతపురం, మే 19

షోలయార్ ప్రాజెక్టు పథకాన్ని కేరళరాష్ట్ర జనులు జరుపుకోడానికి వీలుగా 1958 లో అధికారంలోవున్న కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వంతో పైనంత మేరకు ఒప్పందం కుదుర్చుకున్నదని కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ తెలిపారు.

1958 లో శ్రీ నంబూద్రిపాద్ నాయకత్వంలో, షోలయార్ నదీజలాల జాతీయం విషయమై మద్రాసు ముఖ్యమంత్రితో చర్చలు జరిపి ఒక అభి

హైద్రాబాదు దరవరలు

(భారత్ గ్రెయిన్ ట్రేడింగ్ కంపెనీ, ఉస్మాన్ గంజ్) ఫోన్: 4451

హైద్రాబాద్, మే 20

(పల్లా 120 సేర్లు)

	రు. న.	రు. న.
సెం 24 బియ్యం	75-00	76-00
కంకపన్నాలు	76-00	77-00
అక్కుర్లు సెందటిరకం	63-00	65-00
కరంగల్లు (1వ రకం)	72-00	75-00
కరంగల్లు 2 వ రకం	68-00	69-00
కొత్తపలబియ్యం(కొత్తది)	60-00	61-00
I వ సెం. బియ్యం	61-00	63-00
జాజాతురంచిబియ్యం	63-00	64 00
పాలతుక్కుబియ్యం	61-00	62-50
తెల్ల జొన్నలు	46-00	50-00
పట్టి జొన్నలు	44-00	
పసుపు	100-00	110-00
కందులు చిన్నవి	48-00	50-00
పెసలు	49-00	52-00
మినుములు	53-00	
పెసరలు	44-00	
మిర్చి	240-00	256-00
చింతపండు	95-00	125-00
ఉల్లిగడ్డలు	9-50	13-00
గోధుమలు బిస్కి	74-00	
గోధుమలు మర్పతి	81-00	
తమలపాకులు	61-00	
నువ్వులు (తెల్లవి)	132-00	145-00
కందిపప్పు పెద్దది	75-00	
కందిపప్పు చిన్నది	63-00	
శెనగపప్పు	52-00	
పెసరపప్పు	72-00	
మినపప్పు	72-00	
లంకపిండి	48-00	
అల్లం	8-00	9-50
ఎల్లిగడ్డలు	6-00	7-50
ఆలుగడ్డలు	3-00	

జాతీయ పంచాంగం ప్రచురణ

న్యూఢిల్లీ, మే 18

శక సంవత్సరం 1881 (1960-61) కాలానికి దేశమంతటికీ ఒకే జాతీయ పంచాంగాన్ని ఆంగ్లంలోనూ, సంస్కృతంలోనూ, హిందీలోనూ మరో 9 భారతీయ భాషలలోనూ ప్రచురించారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పంచాంగాలు గుర్తించే పద్ధతులను సమన్వయపరిచి, భారత ప్రభుత్వం కాలశాస్త్రిన పంచాంగ సంస్కరణలసంఘం సిఫారసుల మేరకు ఈ జాతీయ పంచాంగం తయారు చేయబడింది ఇది రాష్ట్రీయ పంచాంగం అని పిలవబడుతుంది.

ఈ రాష్ట్రీయ పంచాంగంలో మామూలుగా వుండే తిథి, నక్షత్రాలు యివ్వబడ్డాయి. వాటికితోడు రోజువారీ లగ్నం వివరాలు, గ్రహాల రేఖాంశ వివరాలుకూడయివ్వబడ్డాయి. వివిధ రాష్ట్రాలలోని పర్వదినాలు, వివాహాది శుభకార్యాలకు మంచిరోజులు మొదలైనవికూడా వున్నాయి.

సంవత్సరారంభం విషయంలో వివిధ ప్రాంతాలలోగల రేఖాంశాలు, నెలల పేర్లలోని తేడాలు, చాంద్ర, సూర్యమానాలు మొదలైనవాటిని గురించిన తేడాను తొలగించి దేశమంతటికీ ఒకే ఒక పంచాంగాన్ని భారత వాతావరణశాఖవారు ప్రచురించిన జాతీయ పంచాంగాలలో యిది వాల్దది. ఈ పంచాంగం ఆంగ్లం, హిందీ, సంస్కృతం, బెంగాలీ, ఒరియా, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ భాషలలో ప్రచురించబడింది. ప్రతి కాపీ 25 నయా పైసలు. త్రుటి లేకుండా కావల్సినవారు "మేనేజర్, ప్రచురణశాఖ, భారత ప్రభుత్వం, ఢిల్లీ" చిరునామాకు వ్రాయాలి.

లిస్బన్‌కు ఐసెన్‌హోవర్ రాక

లిస్బన్, మే 19

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పారిస్‌నుండి నేడిక్కడకు ఒక రోజు పర్యటించడానికి వచ్చారు.

జపాన్ బొగ్గుగని కార్మికుల పోరాటాన్ని బలపరుస్తూ పెకింగ్ పత్రికలో జపాన్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను తీవ్రంగా ఖండించాయి.

ఫ్రెంచి ప్రభుత్వ స్కూలరు షిప్పు

న్యూఢిల్లీ, మే 18

న్యూఢిల్లీకి వెళ్లిన శ్రీ యం.యల్. కర్మకు 1959-60 వ సంవత్సరంలో జంతుశాస్త్రంలో ఉన్నత విద్యాభ్యాసానికి ఫ్రెంచి ప్రభుత్వం స్కాలరుషిప్పు మంజూరు చేసినదనీ, ఫ్రెంచి ప్రభుత్వం యివ్వతలపెట్టిన 9 స్కాలరు షిప్పులలోనూ ఇదొకటనీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలూ, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

"ప్రపంచంలో కనీవినీ ఎరుగ నంతటి గొప్ప పత్రికాగోష్ఠి"

పారిస్‌లో కృశ్చేవ్ జరిపిన పత్రికాగోష్ఠిపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' వార్తాసంస్థ వ్యాఖ్య

పారిస్, మే 18

"ఇంత బ్రహ్మాండమైన పత్రికా గోష్ఠి ఇంతవరకూ కనీవినీ ఎరుగనిది. ఎవరూ, ఎక్కడా, ఎప్పుడూ ఇంతగొప్ప పత్రికా గోష్ఠి జరిపిందిలేదు" అని కృశ్చేవ్ నిన్న జరిపిన పత్రికా గోష్ఠిపై "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక విలేఖరి వ్యాఖ్యానించారు.

ఇదొక అసాధారణమయిన గోష్ఠి. కృశ్చేవ్ రెండుగంటలకు పైగా సింహంలా గర్జించాడు. కపోతంలా కలరావంచేశాడు. కొన్నిసార్లు మహా భీషణాకారంలోనూ, కొన్నిసార్లు మర్యాదగా, అప్యాయతతోనూ మాట్లాడారు.

ఈ గోష్ఠికి విలేకరులు ఎంత పెద్ద ఎత్తున కిచ్చారంటే వారందరికీ కృశ్చేవ్ వున్న హాలులో చోటులేక పోయింది. అందువల్ల క్రింది అంతస్తులో కొంతమందికి టెలివిజన్ ఏర్పాట్లు చేయవలసివచ్చింది. గోష్ఠికి మొత్తం 2500 మంది విలేకరులు వచ్చారు.

గోష్ఠిలో పదేపదే కృశ్చేవ్ గూఢచారి విమాన ఉదంతంపై ఐసెన్‌హోవర్ వాదనలనుచించిచెండాడాడు.

టాక్సీ, ఆటో రిక్షా డ్రైవర్ల సమ్మె

మద్రాసు, మే 19

మద్రాసు టాక్సీ, ఆటో రిక్షా డ్రైవర్లు నేటి సాయంకాలం నుండి తమ వాహనాలను నడిపించకూడదని నిశ్చయించారు.

ఫిబ్రవరి 26 వ తేదీ రాత్రి హాంటు రోడ్డుపై రాకపోకలకు అవరోధం కలిగించారని పద్నాలుగు మంది డ్రైవర్లకు ఒక్కొక్కరికి రు.40లు జరిమానా లేక ఒక నెలచిరసెక్షను విధిస్తూ నేటి సుధ్యాహ్నం చీఫ్ ప్రసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో తీర్పు చెప్పారు. తత్ఫలితంగా టాక్సీ, ఆటో రిక్షా డ్రైవర్లు నగర వీధులపై వాహనాలను నడపడం మానుకొన్నారు

నేడు శిక్షింపబడిన వారితో సహా

లారీ డ్రైవరు తగాదా తీర్పు

హైద్రాబాద్, మే 19

మోటారు లారీ యజమాని శ్రీ కాశీ భాస్కరరావు (విజయవాడ)కు, లారీ డ్రైవరుకూ మధ్య ఏర్పడిన వివాదంలో, గుంటూరు లేబర్ కోర్టు వారు డ్రైవరుకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు కనుక తిరిగి పనిలో పెట్టుకోవాలని డ్రైవరు కోరలేదు. రెండు నెలల జీతం మాత్రమే ఇప్పించాలని కోరాడు. ఆ విధంగానే తీర్పు ఇవ్వబడింది.

చిత్తూరుజిల్లా కంగుంది ఇండస్ట్రియల్ కర్మాగార లిమిటెడ్ (తిరుపతి) కార్మికులు 1956-57 సంవత్సరానికి బోనస్ ఇప్పించాలని కోరగా వారి కోర్కెను లేబర్ కోర్టు త్రోసిపుచ్చింది; మేనేజ్‌మెంటుకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. (వి. వి.)

గ్రంథ ప్రచురణలో భారతదేశానికి అయిదో స్థానం

న్యూఢిల్లీ, మే 19

ప్రపంచంలో గ్రంథాలను ప్రచురించే అయిదు దేశాల్లోనూ భారతదేశం ఒకటని విద్యాశాఖ మంత్రి నేరుగించిన లెక్కలనుబట్టి తెల్లమైంది

గ్రంథాలను పెద్దఎత్తున ప్రచురించే దేశాలు ప్రపంచంలో ఏడున్నాయి అందులో అగ్రస్థానం సోవియట్ యూనియన్‌దది. భారతదేశానిది అయిదోస్థానం. అమెరికా ఆరోస్థానం, ఫ్రాన్సుది ఏడోస్థానం.

జెనీవా సంభాషణలను కొనసాగిస్తామని హెర్టర్

ఉత్తర అట్లాంటిక్ కూటమి సమావేశంలో ప్రసంగం

పారిస్, మే 19

ఇదివరకు చేసుకున్న పథకం ప్రకారం నిరాయుధీకరణ, అణు ప్రయోగాల నిషేధం సమస్యలపై జెనీవా చర్చలను కృతనిశ్చయంతో సాగించదలిచామని అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి క్రిస్టియన్ హెర్టర్ అట్లాంటిక్ కూటమి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

జరాంతరంగా జరిగిన ఈ సమావేశంలో హెర్టర్ ఇలా అన్నారు:

"శిఖరాగ్ర సమావేశంలో తమకు, స్వదేశంలో తన విమర్శకులకు సంతృప్తికరంగా ఉండే ఫలితాలను సాధించలేక పోతానానే నిర్ణయానికి క్రుశ్చేవ్ రావడంవలన ఆతను శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నం చేశారు.

ఆకస్మిక దాడుల ప్రమాదం నుండి అమెరికాకు "స్వేచ్ఛా" ప్రపంచానికి రక్షణ కల్గించాలనే, సోవియట్‌పై గూఢచారి విమాన పర్యటనలను అమెరికా గత కొద్దిసంవత్సరాలుగా సాగించుతోంది. స్వేచ్ఛా ప్రపంచ రక్షణకు కావలసిన అతి ముఖ్యమైన సమాచారం ఈ విమాన పర్యటనల వలన లభ్యమవుతూ వచ్చింది.

స్వేచ్ఛా ప్రపంచ క్షేమం, రక్షణ కోసేవారందరి ప్రయోజనాలకోసం గూఢచారి విమానాల పద్ధతిని అమెరికా అవలంబించింది."

హెర్టర్ మాట్లాడానికి ముందు ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ డిమర్‌విల్లేగలో కొలది రోజుల సంఘటనలను సమావేశంలో వివరించారు.

రాజస్థాన్‌లో బందిపోటు దొంగలు

పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ నివేదిక

జయపూర్, మే 17

రాజస్థాన్‌లో 1949 తరువాత మూడువేల రెండువందలమంది బందిపోటు దొంగలు అరెస్టు చేయబడ్డారనీ, దాదాపు 200 మంది చంపివేయబడ్డారనీ, నూటపాతికమంది లొంగిపోయారనీ రాజస్థాన్ డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియచేశారు.

గత సంవత్సరంలోనే బందిపోటు దొంగలకు పోలీసులకు మధ్య 16 సార్లు సంఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల్లో అయిదుగురు పోలీసులు చనిపోయారు' 192 మంది బందిపోటుదొంగలు పట్టుపడ్డారు. తొమ్మిదిమందిని కాల్చి చంపారు. నలుగురు పోలీసులకు లొంగిపోయారు.

గత సంవత్సరంలో పోలీసులపై వచ్చిన ఆరోపణలదృష్ట్యా అయిదుగురు ఆఫీసర్లు, 128 మంది పోలీసులు ఉద్యోగాలనుండి డిస్‌మిస్ చేయబడ్డారనీ, 400 మంది ఆఫీసర్లను, దాదాపు రెండువేల ఆరువందలమందిని పోలీసులను శిక్షించారని ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియచేశారు.

తూర్పుజర్మనీ మంత్రులతో కృశ్చేవ్ సంభాషణలు

బెర్లిన్, మే 19

తూర్పుజర్మనీ ప్రజారిపబ్లిక్ మంత్రులతో తన సంభాషణలను క్రుశ్చేవ్ ఈ వేళ రాత్రి ప్రారంభించారు.

శిఖరాగ్ర సమావేశం తిరిగి జరిగేలోగా తూర్పు జర్మనీతో శాంతిసంధి విషయమై సోవియట్ ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోదని అధికారవర్గాలవారంటున్నారు.

మరొక ఆరునిముదు మాసాల్లో శిఖరాగ్ర సమావేశం సాధ్యంకావాలని క్రుశ్చేవ్ పారిస్‌లోనూ, ఈ వేళ తూర్పు బెర్లిన్ విమానాశ్రయంలోనూ అన్నారు

క్రుశ్చేవ్ శనివారం ఉదయం మాస్కో వెళ్లారు. సుప్రీమ్ సోవియట్‌ని సమావేశపరచి, శిఖరాగ్ర సమావేశం అనుభవాలను గురించి నివేదిస్తారని అనుకుంటున్నారు.

ఈవేళ సాయంత్రం జర్మన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధుల సభ సభ్యులూ పాల్గొన్న ఒక సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"శాంతి శత్రువులు ఇంకా అనేక విజయాలను సాధించగలవనే నాదిశ్వాసం. మనం శాంతివైపు పురోగమిస్తున్నాము ఎన్ని రకాల ఆటంకాలు కలిగించినా శాంతియుత సహజీవన ఆదర్శం దిగ్విజయం సాధించి తీరుతుంది."

మద్రాసు రాష్ట్ర వేతన సంఘ సిఫారసులు ఉపాధ్యాయులకు అనుగుణంగానే వున్నట్లు విద్యామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

రాజమండ్రి ట్రైనింగు కాలేజీలో జీతాల బట్వాడా జాప్యం

రాజమండ్రి, మే 19

రాజమండ్రి గవర్నమెంటు ట్రేనింగ్ కళాశాలలోను, అంగన్‌వాడీ శిక్షణ పాఠశాలలోనూ పనిచేసే యస్. జి. టి. లకు, నాన్‌టీచింగ్ సిబ్బందికు ప్రతినెలా 1 వ తేదీ జీతాల బట్వాడా అయ్యేదంతేగాక ఒక్కొక్క పాఠశాలవారం రోజుల కరకుకూడ ఆలస్యం జరుగుతున్నదని ప్రభుత్వం నిర్వహించే సంస్థలోనే జీతాల బట్వాడాలో ఆలస్యం జరగడానికి కేమికారణమో తెలియటంలేదు జీతాలు సరిగా బట్వాడా కానందువల్ల ఈ శిక్షణశాలలోను, మోడల్ స్కూలులోను చిన్న ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. (వి. వి.)

కేరళ ఎస్టేటు మిల్లు యజమానులు

తిరువనంతపురం, మే 19

రాష్ట్రంలోని కొబ్బరిమిల్లులు కొబ్బరి పరిశ్రమకు నిర్ణయాలు అనులజరుపుకుంటున్న కేరళ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాన్సిల్ (ఎ.ఐ.టి.యు.సి) నిరసన తెలిపింది. వేతన బోర్డు నిర్ణయాలను అమలు జరుపుకోడానికి ప్రభుత్వం ఎస్టేటుదార్లు తీసుకోవలసిందుకు కౌన్సిల్ ఒక తీర్మానంలో తన నిరసనను తెలియచేసింది.

రాష్ట్రంలోని కొబ్బరిమిల్లులలో వేతన బోర్డు నిర్ణయాలను అమలు జరిపించడానికి కొబ్బరికార్మికులు ప్రారంభించిన ఏ ఆందోళనకైనా కౌన్సిల్ తన సహకారం వుంటుందని తెలిపింది.

కార్మికులని వైకిలకు కొన్ని పత్రికలు అందకుండా నిషేధించినందుకు కూడా నిరసన తెలిపింది.

80 ఇళ్లు దగ్ధం

ఫాజిల్కా, మే 19.

పంజాబ్‌లోని ఫాజిల్కా నిప్పు ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేసిన ఫలితంగా నిన్న మధ్యాహ్నం జలాలాబాద్ పోలీసు స్టేషన్ ప్రాంతంలోని ఒక గ్రామంలో పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. 80 ఇళ్ళు దగ్ధమైనాయి. అయిదుగురు పశువులు చనిపోయాయి.

తప్పి వచ్చినది

ఎల్లయిద్దు, నిలువు కొమ్ములు, పిడి యెత్తి మూడు మూరల ఎత్తు. కొన్ని వైన సూక్ష్మంగా ఎర్రని చెంబ్రుకలు. పది రోజులక్రితం తప్పిపోయి యిక్కడకు వచ్చినది. ఎద్దు ఆసామి వచ్చి తోలుకొని వెళ్ళగలరు.

ప్రెసిడెంటు, పంచాయితీ, కొడిపల్లి (పోస్టు) తిరువూరుతాలూకా, కృష్ణాజిల్లా.

ఆధునిక విజ్ఞానం మరియు బాహ్యమైన అనుభవం రకరెండింటి సమ్మిళితం

లోమ్ REGD.

సంపూర్ణ తరోజ పోషకము మరియు తరోజాలను నలుపు చేయునది మనోహర సువాసన గంధి.

* లోమ్, ఆధునిక విజ్ఞానం మరియు బాహ్యమైన అనుభవం, ఈ రెండింటి సమ్మిళితమైన అత్యధిక పరిశోధన యొక్క ఉత్పత్తి ఇదే దాని విజయవంతమైన ఫలితమునకు రహస్యం.

పోర్ ఏజెంట్లు:
ఎమ్. ఎమ్. ఖంభాతవాలా లిమిటెడ్.
ఏజెంట్లు:
సి. నరోత్తమ్ అండ్ కో., బొంబాయి-2.

ఏజెంటు: విజయ మెడికల్ సిండికేట్, విజయవాడ. విజయనగరం.

ఆంధ్ర దేశమంతటా అన్ని ముఖ్య కేంద్రములలో

సహస్ర శిరచ్ఛేద

అపూర్వచింతామణి

పూర్ణ రిలీజ్

డైరెక్షన్... S.D.లాల్ సూపర్‌విజన్... T.R.సుందరం

PRASADS STUDIO

సంపాదకవర్గం: కొలూరి హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ కాళిగోపాలరావు, పేటూరి బలరామమూర్తి, విశాలాంధ్ర విస్తార సంస్థ తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ కాళిగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-2